
సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
గురువారం
4-1-2018

పసుపు,కుంకుమలే ప్రతిరూపాలు

- భక్తుల కొంగుబంగారం అమ్మవార్లు
- సంపెంగవాగే జంపన్నవాగు
- పొంగిపొర్లుతున్న భక్తిభావం
- లక్షలాదిగా తరలివస్తున్న భక్తజనం

6లో ▸





హై పవర్

జిల్లాలో విద్యుత్ కనెక్షన్ల వివరాలు

మొత్తం కనెక్షన్లు **2,06,959** లక్షలు

220/132 కేవీ సబ్‌స్టేషన్లు **2**

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు **53,487**

33/11 కేవీ సబ్‌స్టేషన్లు **61**

2017లో విద్యుత్ వినియోగం **130**మెగావాట్లు (రోజుకు)

132/33 కేవీ సబ్‌స్టేషన్లు **5**

ప్రస్తుతం రోజుకు సగటు విద్యుత్ వినియోగం **168** మెగావాట్లు

నిరంతర విద్యుత్‌తో నీళ్లు వృథా

- చాలా ప్రాంతాల్లో ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించని రైతులు
- రోజంతా నడుస్తున్న బోరు మోటార్లు
- అవగాహన కల్పించని అధికారులు
- 24 గంటల విద్యుత్‌పై అన్నదాతల విముఖత
- కరెంట్, నీళ్ల వృథాపై సర్వత్రా చర్చ

భూపాలపల్లి రూరల్: వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం అయినప్పటికీ ఈ గొప్పతనాన్ని రైతులకు వివరించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రతిబంధకంగా మారిన ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకునేలా అన్నదాతలను అధికారులు సమాయత్తం చేయకపోవడంతో పంపుసెట్లు నిరంతరాయంగా నడుస్తూ అటు విద్యుత్.. ఇటు భూగర్భ జలాలు వృథా అవుతున్నాయి. కరెంట్ తరచూ వచ్చిపోయే రోజుల్లో అనివార్యంగా ఏర్పాటు చేసుకున్న స్టార్టర్లను తొలగించడానికి రైతులు ఇష్టపడడం లేదు. దీంతో 24 గంటలు పంపులు నడిస్తే.. భూగర్భ జలాలు వృథా అవుతోందని ఆందోళన చెందుతున్నారు.

సమైక్య రాష్ట్రంలో కష్టాలు..

తెలంగాణ ఆవిర్భావానికి ముందు రైతులు ఎదుర్కొన్న కరెంట్

- మిగతా 2లో ▸

కలెక్టర్‌గా కర్ణన్

ఇన్‌చార్జిగా బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

కోల్‌బెల్ట్: జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్‌గా ఆర్‌వీ కర్ణన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కర్ణన్‌కు రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కర్ణన్ మంచి ర్యాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం చేశారు. అలాగే ప్రస్తుత కలెక్టర్ మురళి విధుల నుంచి రిలీవ్ అయ్యారు.

కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి..



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

- పని ఒక్కటే అయినప్పుడు వేతనాల్లో తేడాలెందుకు..
- విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి
- యూనియన్ల మధ్య పోటీ మంచిది కాదు
- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

హన్మకొండ: దేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంటే.. రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతోందని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, ప్రపంచ కార్మిక నాయకుడు జి.సంజీవరెడ్డి అన్నారు. కాంట్రాక్ట్ నియామకాలు చట్టవిరుద్ధమని.. ఈ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగి చేసే పని ఒక్కటే అయినప్పుడు వేతనాల చెల్లింపులో తేడాలెందుకని ప్రశ్నించారు. హన్మకొండ సహకారనగర్‌లోని ఓ గార్డెన్‌లో బుధవారం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 డైరీ

- మిగతా 2లో ▸

సంగెంలో షూటింగ్ సందడి



సంగెం మండల కేంద్రంలో సినిమా షూటింగ్ సన్నివేశం

సంగెం(పరకాల): మండల కేంద్రంలో మొదటి సారిగా సినిమా షూటింగ్ జరుగుతుండడంతో ప్రజలు చూడడానికి తరలివచ్చారు. మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయంలో రుద్ర ప్రోడక్షన్ బ్యానర్‌పై కాదల్ (నా మనస్సులో నీవే) సినిమా చిత్రికరణ బుధవారం జరిగింది. చిత్ర దర్శకుడు అన్వేష్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కలిగిన నేటి తరం ప్రేమ కథతో ఈ చిత్ర నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇందులో హీరోలుగా జలెందర్‌రెడ్డి, విక్రమ్, రాజు, మహేష్, హీరోహిన్లు మనీషా, అంకిత, సహా నటినటులు నర్సమ్మ, సుమన్, భరత్ కన్నా, జగదీశ్ కన్నా, సుబాష్ ఉన్నారని పేర్కొన్నారు. నిర్మాత జలెందర్‌రెడ్డిగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాను రెండు షెడ్యూళ్లలో పూర్తి చేస్తామని, మొదటి షెడ్యూల్ ఈనెల 8 వరకు సంగెం, ఎల్గూర్‌రంగంపేట పంట పోలాలు, చెరువు తదితర ప్రాంతాల్లో చిత్రిస్తామని వివరించారు.

హై పవర్

▶మొదటిపేజీ తరువాయి

కష్టాలు వర్ణనాతీతం. ఇచ్చే ఏడు గంటల కరెంట్ విడతలవారీగా ఉండేది. ఏ అర్ధరాత్రో.. అపరాత్రో కరెంట్ ఇచ్చేవారు. దీంతో రాత్రిళ్లు బావుల దగ్గరకు వెళ్లి తనువు చాలించిన అన్నదాతలు ఎంతోమంది ఉన్నారు. అనంతరం తొమ్మిది గంటలు కరెంట్ వచ్చినా అది కూడా సరిగా ఇవ్వలేదు. పాడైనా ట్రాన్స్‌ఫార్మర్లను బాగుచేసేందుకు రైతులే సొంత వాహనాల్లో, లేదా చందాలు వేసుకొని తీసుకెళ్లాల్సిన దుస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక పరిస్థితి మారిపోయింది. మొదట్లో పగటిపూట తొమ్మిది గంటల కరెంట్ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 24 గంటలు సరఫరా చేస్తుండడంలో ఎప్పుడు కావాల్సి వస్తే అప్పుడు వినియోగించుకునే అవకాశం ఉంది.

ఆటోస్టార్టర్లతో వృథా అవుతున్న నీరు..

కరెంట్‌ను నిరంతరం సరఫరా చేస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి నెలకొందని రైతుల్లో ఆందోళ వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులు ఆటోస్టార్టర్లు తొలగించుకొని ఆఫ్ ఆన్ స్టార్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించకపోవడంతో ఆటో స్టార్టర్లను తొలగించకుండానే మోటార్లు నడిపిస్తున్నారు. దీంతో నీరు వృథా అవుతోంది. 24 గంటలు వద్దని, 9 గంటలపాటు పగటి పూట ఇస్తే సరిపోతుందని వాపోతున్నారు. బోర్లు ఎక్కువ లోతు కలిగి ఉన్న రైతులు మాత్రం 24 గంటలు ఇచ్చినా ఫరవాలేదనే అభిప్రాయంతో ఉన్నారు.

12 గంటలు నాణ్యమైన కరెంట్ చాలు



నిరంతర కరెంట్ వల్ల నీళ్లన్ని వృథా అవుతున్నాయి. గతంలో రాత్రీపగలు ఇబ్బందులు పడలేక ఆటోస్టార్టర్లు బిగించారు. ప్రస్తుతం రైతులెవరూ స్వచ్ఛందంగా కరెంట్‌ను ఆపే పరిస్థితిలో లేరు. 12 గంటలు ఇస్తే సరిపోతుంది.

- పసుపుల సతీష్, రైతు

స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

గతంలో ఎప్పుడు కరెంట్ వస్తుందో.. పోతుందో తెలిసేది కాదు. దాంతో కరెంట్ వచ్చినప్పుడు పొలం వద్ద ఉన్నా.. లేకున్నా మోటార్లు నడిచేందుకు వీలుగా రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. మొన్నటి వరకు 9 గంటల వరకే లోబడి సరఫరా చేయడంతో భూగర్భ జలాల్లో మార్పు ఉండేది కాదు. ఇప్పుడు కరెంట్ నిరంతరం సరఫరా చేస్తుండడంతో బోర్లు నిరంతరం నడిచి భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఉంది. అందుకే ఆటోస్టార్టర్లు తొలగించుకొని అఫ్ ఆన్ స్టార్టర్లు ఏర్పాటు చేసుకోవాలి.

- నరేష్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ

గత ఏడాది మేడారంలో పచ్చని పంట పొలాలు



నేడు మైదానంలా దర్శనమిస్తున్న ప్రాంతం



మైదానంలా మారిన పచ్చని పొలాలు

తాడ్వాయి మండలం మేడారం జాతరలో గత ఏడాది ఉన్న పచ్చని పొలాలు ప్రస్తుతం మైదానంలా దర్శనమిస్తునాయి. ఈ నెలలో మేడారం మహాజాతర సమీపిస్తున్న సందర్భంగా పంటలు త్వరగా కోసి భూములు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించడంతో రైతులు ముందుస్తుగా పొలాలను కోసుకున్నారు. నాడు పచ్చదనంతో పల్లె అందాలను వెదజల్లిన ఈ ప్రాంతం మహాజాతరతో జనారణ్యాన్ని తలపించనుంది.

- గుర్రం సంపత్‌గౌడ్
సాక్షి ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహుడి జాతర

- దర్శనానికి క్యూకట్టిన భక్తజనం
- భక్తులకు సేవలందించిన ఎన్‌సీసీ కేడెట్లు

ఆత్మకూరు(పరకాల): గీసుకొండ మండల కేంద్రానికి సమీపంలో గల నల్లరాతి గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర వైభవంగా సాగుతోంది. బుధవారం మండలంలోని పలు ప్రాంతాలతోపాటు, నగరం నుం చి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొ క్కులు సమర్పించికున్నారు. దీంతో ఆలయం వద్ద రద్దీ పెరిగింది. గురువారం జాతర కొనసాగుతుందని, సాయంత్రం స్వామి వారిని గుట్ట దిగువకు తోడ్కొని వచ్చి గీసుకొండలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రవేశం చేయిస్తామని అర్చకులు తెలిపారు.

ఎన్‌సీసీ కేడెట్ల ‘స్వచ్ఛ’ సేవ

ఆత్మకూరు(పరకాల): గ్రేటర్ వరంగ ల్ నగరం 3వ డివిజన్ ధర్మారం జెడ్పీ పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు జాతరలో ఆలయం వద్ద సేవలందించారు. 18 మంది కేడెట్లు గీసుకొండ గ్రామపంచాయతీ, జెడ్పీ పాఠశాల పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేశారు. అనంతరం గుట్టపై లక్ష్మీనర్సింహస్వామి జాతర జరుగుతుండగా శిఖరం వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ స్వయంగా నిర్మిస్తున్న కేదారేశ్వర ఆలయం కోసం లైట్‌వెయిట్ ఇటుకలను సుమారు 400 అడుగుల ఎత్తువరకు మోసుకుని వెళ్లారు. ఎన్‌సీసీ ఆఫీసర్ కొల్లూరి ప్రకాశం, ఎంఈవో సుజన్‌తేజ,సర్పంచ్ కోల కుమారస్వామి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



స్వామివారి అలంకరణ

కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి



పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు

▶మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరణ సభ జరిగింది. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యోగులు ఈ సభకు తరలివచ్చారు. సభలో 2018 డైరీని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, క్యాలెండర్‌ను ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి, సింగిల్ పేజీ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు, టేబుల్ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, బి.నర్సింగరావు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో మిగులులో ఉన్నామని చెప్పుకుంటున్నా.. దేశంలో చాలా మంది పేదలు, కార్మికుల ఇళ్లలో నేటికీ విద్యుత్ సౌకర్యం లేదన్నారు. విద్యుత్ కాంతులకు వారు దూరంగా ఉన్నారన్నారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉంటే కార్మికులపై నెట్టడం, లాభాల్లో ఉంటే అధికారుల ఘనతగా చూపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పని చేసే కార్మికుడు రెండు పూటల తిండి తినాలన్నారు. లైన్‌లాస్‌కు అందరూ బాధ్యత వహించాలని.. విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. యూనియన్ల మధ్య పోరు మంచిది కాదని.. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు మరిచి కార్మిక సంఘాలు వాటికవే పోటీ పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌మ్యాన్డ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రక్షణాత్మక జాగ్రత్తలు తీసుకోవాలి : రఘుమారెడ్డి

విద్యుత్ కార్మికుల బాగోగుల గురించే తాము ఆలోచిస్తున్నామని ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యోగుల సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. ఆర్టిజన్ ఉద్యోగులు ప్రమాదానికి గురై చనిపోతే రూ.20 లక్షల ఆర్థిక సాయం అందేలా విధాన నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. విద్యుత్ ఉద్యోగులు రక్షణాత్మక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ మార్కులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

అంకిత భావంతో పనిచేయాలి : అన్నమనేని

డైరీ రాసే అలవాటును విద్యుత్ ఉద్యోగులు అలవాటు చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు సూచించారు. తద్వారా తామేమి చేస్తున్నామో తెలుసుకోగలుగుతామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు వస్తూనే ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ అడుగక ముందే అన్ని ఇస్తున్నారన్నారు. పీఆర్‌సీ ఇచ్చారని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసినందుకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చారన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇచ్చేలా ఆర్టిజన్ ఉద్యోగులుగా మార్పు చేశారన్నారు. ఈ క్రమంలో విద్యుత్ ఉద్యోగులు మరింత అంకిత భావంతో పనిచేయాలన్నారు. అన్‌మ్యాన్డ్ విద్యుత్ వర్కర్ల సమస్య పరిష్కారంపై ఆలోచిస్తున్నామన్నారు. త్వరలో 1,800 పోస్టుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హులైన అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంక్షేమమే లక్ష్యం : సుధాకర్‌రావు

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 పనిచేస్తుందని పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ ఎండీ సుధాకర్‌రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన మూడు సంవత్సరాల తర్వాత వచ్చే పీఆర్‌సీ ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పునరుద్ధణీయ ఇంధన వనరుల సంస్థ ద్వారా ఉద్యోగులకు రాయితీపై సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.

రెండు పే స్కేళ్లకు స్వస్తి పలకాలి : శ్రీధర్

విద్యుత్ సంస్థల్లో రెండు పే స్కేళ్ల విధానానికి స్వస్తి పలకాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ డిమాండ్ చేశారు. 12 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో నియామకాలు జరగకపోవడంతో అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనాలను నేరుగా యాజమాన్యమే చెల్లించాలన్నారు. సభలో మాజీ ప్రభుత్వ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఈవీ.శ్రీనివాస్‌రావు, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 సెక్రటరీ జనరల్ టి.బాలచంద్రప్రసాద్, టీఎస్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నాయకులు రామకృష్ణారావు, జి.ముత్తయ్య, భూపాల్‌రెడ్డి, అబ్దుల్ మాజిద్, కె.రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శశికుమార్, సదయ్య, లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్ చీటింగ్‌కు చెక్

- ష్యూరిటీగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు
- బాధితులకు భరోసా
- ఉమ్మడి వరంగల్‌లో 116 రిజిస్టర్డ్ ప్రైవేట్ చిట్స్
- ఏడాదిలో 20 కోట్ల లావాదేవీలు
- రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందజేత

చిట్ చీటింగ్‌కు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తక్కువ ధర పలికే స్థిరాస్తులను ష్యూరిటీగా పెడుతూ బోర్డు తిప్పేస్తున్న ప్రైవేట్ చిట్స్ కంపెనీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్త సంవత్సరంలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. స్థిరాస్తులకు బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించాలని ఆదేశాల్లో పేర్కొంది. లో క్లాస్ నుంచి హై క్లాస్ వరకు ప్రతీ ఒక్కరు చిట్టీలు వేసి నిండా మునిగిన వారు ఉన్నారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా వారి అవసరాల నిమిత్తం చిట్టీలను వినియోగించుకునేందుకు చిట్స్‌లో మోసాలకు తావుండకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

– కాజీపేట అర్బన్



చిట్స్ సహాయక కార్యాలయం

మోసాలకు పాల్పడేది ఇలా..

సాధారణంగా ప్రైవేట్ చిట్స్‌లో రిజిష్టర్డ్ గ్రూపులను ఏర్పాటు చేసినప్పుడు వంద శాతం నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో అందించాలి. లేదా స్థిరాస్తి తనఖాకు గాను సుమారు 10 లక్షల చిట్టీలకు 15 లక్షల స్తిరాస్థులను మార్టిగేజ్ చేయాలి. స్థిరాస్తితోపాటు 50శాతం బ్యాంకు గ్యారంటీని కల్పించినప్పుడు సహాయ చిట్స్ రిజిస్ట్రార్ రిజిస్టర్డ్ గ్రూపులకు అనుమతిని అందిస్తారు. దీనిని ఆసరా చేసుకుని నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా తక్కువ ధర పలికే స్థిరాస్తులను అధిక ధర పలుకుతుందంటూ మార్టిగేజ్ చేసి ప్రైవేట్ చిట్స్ మోసాలకు పాల్పడుతున్నారు.

నిబంధనలు ఇలా..

నూతన చిట్ ఫండ్ కంపెనీ ఏర్పాటుకు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల రిజిస్టర్డ్ ఆఫ్ చిట్స్ కంపెనీ అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఇందుకుగాను కంపెనీ ఏర్పాటు చేసే వారి పరస్పర అంగీకారంతో ఎంఒఏ (మెమొరాండం ఆఫ్ అసోసియేషన్)తో పెట్టుబడి వివరాలను చార్టర్డ్ అకౌంట్‌తో అందించి ఆర్టికల్ ఆఫ్ అసోసియేషన్ పొందాలి. పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, లీస్ డీడ్‌లను ఏర్పాటు చేసుకుని సహాయక చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా స్థిరాస్తికి బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించని చిట్స్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన సహాయ చిట్స్ రిజిస్ట్రార్‌ను బాధ్యులు చేస్తున్నారు.

బాధితులకు భరోసా...

ప్రైవేట్ చిట్స్ కంపెనీల్లో చేరి మోసపోయిన బాధితులను ఆదుకునేందుకు గాను స్థిరాస్తులకు బదులుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందించాలని ప్రభుత్వం మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది.చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసిన సమయంలో ఖాతాదారులకు తిరిగి నగదు చెల్లించేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్థిరాస్తుల కంటే చాలా అనుకూలంగా ఉండనున్నాయి. స్థిరాస్తులను వేలం వేసినప్పుడు తక్కువ ధర రావడంతో బాధిత ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక నుంచి ఆ సమస్యకు పరిష్కారం దొరకనుంది.

116 చిట్స్ కంపెనీలతో 20 కోట్ల లావాదేవీలు

ఉమ్మడి వరంగల్‌లో ప్రస్తుతం గుర్తింపు పొందిన 116 ప్రైవేట్ చిట్స్ వాటి బ్రాంచ్‌లతో సుమారు 177 కొనసాగుతున్నాయి. ప్రతి నూతన చిట్టీకి సహాయక రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రూపుల ఏర్పాటుకు పీఏస్ఓ(ప్రీవియస్ సాంక్షన్డ్ ఆర్డర్) నంబర్‌ను అందిస్తారు.వీటిని రిజిస్టర్డ్ గ్రూపులుగా పరిగణిస్తారు. ప్రైవేట్ చిట్స్ కంపెనీలు ఏడాదిలో సుమారు 20 కోట్ల లావాదేవీలను జరిపాయి.

రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం



జూలై 26, 2016 తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా స్థిరాస్తులను మార్టిగేజ్ చేసిన 3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం. ప్రభుత్వ ఆదేశాలను సారం త్వరలో స్థిరాస్తులను ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోకి మారుస్తాం. ప్రైవేట్ చిట్స్‌లో చేరే ఖాతాధారులు రిజిస్టర్డ్ గ్రూపుల్లో చేరాలి. చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసినప్పుడు తిరిగి సొమ్మును పొందే అవకాశం ఉంటుంది.

– సుజాత , చిట్స్ సహాయ రిజిస్ట్రార్

విభిన్న కోణాల్లో దర్యాప్తు

- వృద్ధ దంపతుల హత్య కేసుపై దృష్టి సారించిన సీపీ
- స్వయంగా రంగంలోకి..


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

కాజీపేట: సోమిడిలో హత్యకు గురైన వృద్ధ దంపతుల కేసును చేధించడానికి పోలీసులు విభిన్న కోణాల్లో విచారణను వేగవంతం చేశారు. సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి కేసును ఒక కొలిక్కి తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నారు. మంగళవారం రాత్రి సీపీ ఘట నా స్థలాన్ని పరిశీలించి నిందితులు హత్యకు ఉపయోగించిన మరణాయుధాలను స్వాధీనం చేసుకోవడం పట్టణంలో చర్చనీయంశంగా మారింది. సీపీ నిందితులతో పీఎస్‌లో మాట్లాడగా ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన తగాదాల వల్లనే చంపినట్లుగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఏసీపీ సత్యానారయణ, డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, సీఐ అజయ్‌కుమార్‌లు మృతుల బంధుమిత్రులతో మాట్లాడి నింది తుల చరిత్రను పరిశీలిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులకు వృద్ధ దంపతుల మనమడు చెప్పిన విషయాలు కరుడుగట్టిన నేరస్తుడిని మరిపించేలా ఉన్నాయని తెలుస్తోంది.

చివరి వేడుక అని చెప్పి..

డిసెంబర్ 31న రాత్రి రెండో కుమారుడి కొడుకు ఓ కేక్‌ను తీసుకెళ్లి వృద్ధ దంపతుల ఇంట్లో కట్ చేసి నానమ్మతో ఇది నీకు చివరి వీడ్కోలు అని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ మాటలను వృద్ధులు అంతగా పట్టించుకోకపోవడమే వారి ప్రాణాలకు ముప్పుగా మారిందని పట్టణంలో చర్చించుకుంటున్నారు. జనవరి 1వ తేదీ రాత్రి 7 గంటల సమయంలోనే మద్యం తీసుకెళ్లి ఎల్లయ్యకు తాగించి అదును చూసి నిందితులు తెగబడి వృద్ధురాలిని ఆరుబయట, ఇంట్లో మద్యం మత్తులో ఉన్న ఎల్లయ్యను కడతేర్చి ఏం జరగనట్లుగా బయటకు వెళ్లిపోయారు. మృతులకు ముగ్గురు కొడుకులు ఉండగా ఇద్దరిని వదిలేసి ఒక కొడుకు, మనవడిని పోలీసులు అదుపులో ఉంచుకుని నిజాలు రాబట్టుతున్నట్లు సమాచారం.

ప్రియుడితో కలిసి...

భర్తను హత్య చేసిన భార్య

- అరెస్ట్ చూపిన మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి


నిందితుల అరెస్ట్ చూపుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

కురవి: ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసిన భార్యను, ప్రియుడిని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి బుధవారం మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ చూపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండలం బలపాల శివారు లింగ్యా తండాకు చెందిన బానోత్ రవికి ఇద్దరు భార్యలు సునీత, ప్రమీల ఉన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం ఇద్దరు భార్యలతోపాటు రవి హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌కు వెళ్లారు. అక్కడ ఓ హోటల్‌లో ముగ్గురు పనిచేస్తూ జీవిస్తున్నారు. రవి తరచూ మద్యం సేవించి ఇద్దరు భార్యలతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే అదే హోటల్‌లో మాస్టర్‌గా పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం కటక్‌కు చెందిన సిరజ్ అలియాస్ అఖిల్‌తో పెద్ద భార్య సునీతకు పరిచయం ఏర్పడి అక్రమ సంబంధంగా మారింది. రవి మూడు నెలల క్రితం సిరజ్ సునీతతో ఫోన్‌లో సంభాషిస్తుండగా రవి గమనించి గొడవపడ్డాడు. సుమారు రెండు నెలల క్రితం తన కొడుకును తీసుకుని రవి బలపాల శివారు లింగ్యా తండాకు చేరుకున్నాడు. తర్వాత కొద్ది రోజులకు రవి భార్య సునీత తన తల్లిగారిల్లెన డోర్నకల్ మండలంలోని చిలుకోడు శివారు తండాకు వెళ్లింది. కొద్ది రోజులకు రవి పెద్దమనుషులను తీసుకుని చిలుకోడుకు వెళ్లి పంచాయతీ నిర్వహించుకుని భార్యను కాపురానికి తీసుకొచ్చాడు. ఈ నేపథ్యంలో సునీత సిరజ్‌లు పెళ్లి చేసుకోవాలని, పిల్లలతో కలసి ఎట్టైనా వెళ్లి బతకాలని నిర్ణయించుకున్నారు. రవి బతికి ఉంటే వీలుకాదని భావించి రవిని చంపాలని నిర్ణయించుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 25న రాత్రి సునీత పథకం ప్రకారం రవికి ఫుల్‌గా మద్యం తాగించారు. రవి ఎప్పటిలాగే ఇంటి బయట రేకుల కింద నిద్రించాడు. సునీత పథకం ప్రకారం రోడ్డుకు కనబడకుండా రెండు వైపులా చద్దర్లు అడ్డంగా కట్టింది. తెల్లవారుజామున 2.30గంటల సమయంలో సిరజ్ కారులో లింగ్యా తండాకు చేరుకుని తండా బయట ఉన్న ఆలయం వద్ద వేచి ఉన్నాడు. వెంటనే సునీత సిరజ్‌కు ఫోన్‌చేసి ఇంటికి రమ్మని చెప్పింది. వెంటనే వచ్చిన సిరజ్ మంచంపై పడుకుని ఉన్న రవిపై చద్దరు వేసి సిరజ్ అతని గొంతు నుములగా, సునీత అతని కాళ్లను కదలకుండా గట్టిగా పట్టుకుంది. ఊపిరాడక విడిపించుకునే క్రమంలో రవి ముఖానికి చిన్నపాటి గాయాలయ్యాయి. రవి కేకలుగా వేయగా చుట్టు పక్కలవాళ్లు అడగ్గా ఏమీ లేదని సునీత తెలిపింది. రవిని చనిపోయాడని నిర్ధారించుకుని గుట్టుచప్పుడు కాకుండా తాను తెచ్చిన కారులో వెళ్లిపోయాడు. యథావిధిగా సునీత ఉదయం లేచి శవాన్ని పరిశీలించింది. రవి ముక్కువద్ద చిన్న గాయాలుండడంతో ఎవరైనా చూస్తే తనను కొడుతారని భావించి తండా నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం బలపాల గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి ద్వారా సిరజ్, సునీతలు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడం జరిగిందని, వారి వద్ద నుంచి మూడు చద్దర్లు, రెండు సెల్ ఫోన్‌లు సీజ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. కురవి ఎస్సై నాగభూషణం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా మహబూబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగయ్య, డీఎస్పీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కేసును కొద్ది రోజుల్లోనే చేధించడం జరిగిందని తెలిపారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ములుగు రూరల్: లోకం చెరువులో పడి వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని మదనపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లికి చెందిన అల్లునూరి సంపత్ (55) రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం గడుతున్నాడు. రోజూలాగానే మంగళవారం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లాడు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో లోకం చెరువులో బాతులు కనపడడంతో వాటి కోసం చెరువులో దిగి నీటిలో మునిగాడు. తోటి కూలీలు అదే దారి వెంబడి వస్తూ గట్టుపై సంపత్ చెప్పులను చూసి సందేహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్తులు వలలతో గాలింపు చేపట్టగా రాత్రి 10గంటల సమయంలో మృతదేహం దొరకడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం మతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గార్ల(డోర్నకల్): రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంకు చెందిన పోట్ల కోటేశ్వరరావు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు అనుకొని గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. గార్ల రైల్వేస్టేషన్ ఓటర్‌లో సిగ్నల్ ఇవ్వక పోవడంతో గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగింది. దీంతో కోటేశ్వరరావు రైలు దిగి సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ దిగువ లైన్ దాటుతున్న క్రమంలో దిగువ లైన్‌లో వస్తున్న రైలు ఢీకొట్టింది. దీంతో కోటేశ్వరరావుకు చేయి, కాలుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స జరిపించి, మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దొంగనోట్ల చెలామణిపై కూపీ లాగుతున్న పోలీసులు

వరంగల్ అర్బన్ జిల్లాకు మరోసారి..?

జనగామ: దొంగనోట్ల చెలామణి కేసులో జిల్లా పోలీసులు కూపీ లాగుతున్నారు. ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, ప్రింటర్, స్కానర్, పేపర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వరంగల్ అర్బన్ జిల్లాలోని కొత్తూరుకు మరోసారి ఇక్కడి పోలీసులు వెళ్లినట్లు సమాచారం. కొత్తూరుకు సంబంధించిన వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న ప్రింటర్, స్కానర్‌కు సంబంధించి పంచనామా చేసేందుకు వెళ్లారని విశ్వసనీయ వర్గాల సమాచారం. జనగామతో పాటు హుస్నాబాద్, హుజురాబాద్, వరంగల్ రూరల్ తదితర జిల్లాలకు ఈ ముఠాతో సంబంధం ఉన్నట్లుగా తెలిసింది. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్న పోలీసులు నేడు దొంగనోట్ల చెలామణి ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు అనుకుంటున్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	10 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు–	25 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు–	55 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు–	10 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్ర దీపాలంకరణ–240 ఖాళీఉన్నాయి
వసంతోత్సవం– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1780	1650
ఎంటీయూ1001 రకం	1550	1500
వ్యాపారస్థులు(పాతవి)	1238	1110
పల్లికాయ	4510	3900
కందులు	4019	2880
పెసర్లు	4552	2021
మినుములు	4950	4950
అలుచందలు(నల్లవి)	4960	4821
అలుచందలు(ఎర్రవి)	4545	4545
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5060	4750
మిర్చి(క్వింటాల్)		
తేజ	8550	5600
తాలు	4000	1300

పాడి-పంట

మునగ సాగు.. లాభాలు బాగు



మునగ తోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి రమేష్



మునగచెట్టు

- అన్ని కాలాల్లో సాగుకు అనుకూలం
- నీటి ఎద్దడి తట్టుకుంటుంది.. పోషకాలు అపారం
- ఉద్యానశాఖ అధికారి దయ్యాల రమేష్

చెన్నారావుపేట(నర్సంపేట): సాంబర్‌లో మునగ కనిపిస్తే చాలు పోటి పడి వేసుకుంటారు..మునగ పచ్చడి, కూర, మునగ ఆకుతో కూడా పచ్చడి చేసుకుంటా రు. మునగ ఆరో గ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తుంది..కాబట్టి మునగ కాయలను ఇష్టపడని వారు ఉండరు.. అందుకే మునగకు అన్ని సమయాల్లో మంచి డిమాండ్ ఉంది.సాగు చేసుకోవడానికి అన్ని కాలాల్లో సాగుకు అనుకూలమైనది. అవగాహనతో మునగను సాగు చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. గతంలో బహువార్షిక మొక్కగా మునగను పెరటిలో పెంచేవారు. ప్రస్తుతం ఏకవార్షిక రకాలు అందుబాటులోకి రావడంతో రైతులు ఈ పంటను పండించడానికి ఉత్సాహం చూపుతున్నారు. మునగ పంట సాగు, సస్యరక్షణ చర్యలు చేపడితే ఆర్థికంగా లాభాలు పొందవచ్చని పాలకుర్తి ఉద్యానశాఖ అధికారి రమేష్ (9908696678) పలు సూచనలు చేశారు.

మునగలో మాంస కృత్తులు, ఖనిజ లవణాలు, బాస్వరం, ఐరన్, కాల్షియం, విటమిన్–సీ, విటమిన్–ఏతో పాటు ఔషద గుణాలున్నాయి. గింజలను ఎండబెట్టిన తర్వాత వాటి నుంచి నూనె తీస్తారు. దీన్ని బెన్ అయిల్ అంటారు. దీన్ని యంత్రాలలో లుబ్రికెంట్‌గా వినియోగిస్తారు. మునగ అయిల్‌ను పర్ఫ్యూమ్ పరిశ్రమల్లోనూ వినియోగిస్తారు.

మొక్కల పెంపకం..

విత్తనం నాటి సాగు చేయడం సులువైన పద్ధతి. ఎకరానికి 250–300 గ్రాములు విత్తనాలు సరిపోతాయి. కిలోకి 2,600–2,700 విత్తనాలు వస్తాయి. మొక్కలు పెంచడానికి 5.9 అంగుళాలు పాలిథీన్ సంచిలో ఎర్రమంటి, పశువుల ఎరువు, ఇసుక 2:1:1 నిష్పత్తిలో నింపి నీరుపోయాలి. ఆరిన తర్వాత ఒక్కో సంచిలో ఒక్కో విత్తనం చొప్పున 2సెం. మీ లోతులో నాటాలి. పాలిథిన్ సంచికి కింది భాగంలో నీరు బయటకు పోవడానికి 6–8 రంధ్రాలు చేయాలి.ప్రతి రోజు సంచులకు నీరు పోయాలి. విత్తనాలు సేకరించిన 2–3 నెలల్లోపే విత్తాలి. ఆలస్యమ య్యే కొద్దీ మొక్క శాతం తగ్గుతుంది. మొక్కల ను సంచుల్లో 30–40 రోజుల పెంచిన తర్వాత నాటాలి.

నాటే విధానం

పొలాన్ని రెండు సార్లు దుక్కి దున్ని చదును చేసిన తర్వాత ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువు వేసి భూమిలో కలపాలి. పొలంలో 2.5, 2.5 లేదా 3.2 మీటర్ల దూరంలో 45, 45 ఘనపు సెం. మీ గుంతలు తీయాలి. ఎకరానికి 640–670 మొక్కలు వాడవచ్చు. 3.2 మీటర్ల దూరంలో మొక్కలు నాటితే అంతర సేద్యం చేయడానికి అనుకూలంగా ఉంటుంది. సంచుల్లో పెంచి నాటడం వీలు కానప్పుడు పొలంలో తవ్విన గుంతల్లో గుంతకు 2 గింజల చొప్పున 2 సెం. మీ లోతులో నాటి నీరు పెట్టాలి. మొక్కలు మొలచిన తర్వాత 30 రోజులకు



మునగ కాయలు

ధృడంగా ఉన్న మొక్కకు ఉంచి రెండో దాన్ని తీసివేయాలి. నీటి పారుదల కింద ఏ కాలమైనా మునగ సాగు చేయొచ్చు.

అనుకూలమైన నేలలు



ఉద్యానశాఖ అధికారి రమేష్

నీరు ఇంకే స్వభావం గల అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయి. అధిక సేంద్రియ పదార్థం ఉన్న ఇసుక నేలలు శ్రేష్టం. ఉదజని సూచిక 6–7.5 మధ్యన ఉంటే మంచిది. పీకేఎం–1 రకం ఉదజని సూచిక 8.5 ఉన్న చౌడు నేలల్లో కూడా మంచి దిగుబడి వస్తుంది.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.3°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ముందు నుంచి తహసీల్దార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. ఇది తొలగించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

–పంపినవారు. సదానందం, భూపాలపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9533728871

మహిళా సంక్షేమానికి కృషి

శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి

రేగొండ: స్త్రీశక్తి భవనం మహిళలకు దేవాలయం లాంటిదని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర మరువలేనిదన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ.30 లక్షలతో నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని స్పీకర్ ప్రారంభించారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, నియోజక వర్గంలో తాను ఉన్నంత కాలం మహిళలు దేవతల్లా పూజింపబడుతారన్నారు.

వ్యవసాయ భాండాగారంగా తీర్చిదిద్దుతా..

రేగొండ మండలాన్ని వ్యవసాయ భాండాగారంగా తీర్చిదిద్దుతామని స్పీకర్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకుగానూ పాండవుల గుట్టలో రూ.20 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. రూ.3.50 కోట్లతో చెంచు కాలనీ వద్ద గోదాంను నిర్మించామని దానిని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. డీబీఎం 38 కాలువకు రూ.110 కోట్ల నిధులను మంజూరు చేయించి మరమ్మతులను చేపట్టడం జరుగుతోందన్నారు. చలివాగు ప్రాజెక్ట్‌పై ఎత్తిపోతల పథకంతో వ్యవసాయానికి నీటి సౌకర్యం కల్పించే విధంగా చూస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఈర్ల సదానందం, తహసీల్దార్ శ్రీరాం మలయ్య, ఎంపీడీఓ తనుగుల రమేష్, సర్పంచ్ మోడెం ఆదిలక్ష్మి, ఎంపీటీసీ పట్టెం శంకర్, ఏపీఎం ఝాన్సి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కొల్గురి రాజేశ్వర్‌రావు, నాయకులు పున్నం రవి, మటిక సంతోష్, మైస భిక్షపతి, లెంకల రిజిరెడ్డి, రాఘవరెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి



పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభిస్తున్న సిరికొండ

లోకల్ వాయిస్

శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి



మొగుళ్లపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహమీ పథకం ద్వారా శ్మశానవాటికలను ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో శ్మశానవాటికలు లేకపోవడంతో రోడ్డు ప్రక్కనున్న చెరువులు, వాగుల వద్ద దహన సంస్కారాలు చేపడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలి...

–దొడ్ల సురేష్, పిడిసిల్ల

ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం

టీపీసీసీ కార్యదర్శి గండ్ర జ్యోతి

గణపురం: రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని టీపీసీసీ కార్యదర్శి గండ్ర జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు.కాంగ్రెస్ పాలనలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లతోనే రైతులకు 24 గంటల విద్యుత్ సాధ్యమైందని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాంతంలో 500, 600 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాలను ప్రారంబించడం జరిగిందని తెలపారు. కేటీపీపీలో మరో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణా రెడ్డి ఎంతో కష్టపడి మంజూరు చేయిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని ఇతర ప్రాంతానికి తరలించారని తెలిపారు. నాయకులు పొలసాని లక్ష్మినరసింహారావు, ఇంగ మహేందర్, మెతుకు తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు నారగాని దేవేందర్ గౌడ్, పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, మల్‌హల్ రావు, భువన సుందర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గండ్ర జ్యోతి, నాయకులు

కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకుమట్ల: బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సట్ల కొంరయ్య, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సట్ల రవి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కోటగిరి సతీష్, ఉపాధ్యక్షుడు అడెపు సంపత్, మండలాధ్యక్షుడు ఎండీ అక్రం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గువ్వడి లక్ష్మణ్, నాయకులు బందెల నరేష్, తోడేటి రవీందర్, అన్వర్‌పాషా, గంపల రాజీరు, అంబాల పైడి, బీంపెల్లి రామస్వామి, మాచర్ల మహేందర్, మేకల తిరుపతి, మేకల వెంకటేశ్, బూస శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు

భూపాలపల్లి అర్బన్: నేటినుంచి భూపాలపల్లి పట్టణంలోని తేజస్వినీ జూనియర్ కళాశాలలోఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సమ్మోహన యోగా సాధన సమితి యోగా గురువు కట్కూరి సురేష్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 7గంటల వరకు తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ వాసులు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9908191075, 9440838327 సంప్రదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకురాలు చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాలెపు రాంబాబు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్ర సత్యనారాయణరావు, మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అలాగే చిదిరాల లక్ష్మి, కొత్తూరి మోహన్‌రెడ్డి, మైదం మల్లయ్య, గుండా నర్సింహరాములు, గుండా నర్సమ్మ, చెన్నమల్ల రమాదేవి, మొల్గూరి గురువయ్య కుటుంబాలను గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి రూ.2వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ నాయకులు గొర్రె సాగర్, భద్రయ్య, సారంగం, రవిందర్, తౌటం సుదర్శన్ , సాంబశివరావు, పులి తిరుపతిరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఓరం సమ్మయ్య, నారాయణరెడ్డి, గుండెపురెడ్డి సమ్మిరెడ్డి, బుర్ర వెంకటేష్‌గౌడ్, కనకం భద్రయ్య, కుమారస్వామి, విజేందర్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ రోడ్డుకు నిధులు మంజూరు

సాక్షి ఎఫెక్ట్..

భూపాలపల్లి అర్బన్: 'పోచమ్మ గుడికి దారేదీ' అనే శీర్షికన బుధవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ చైర్మన్ స్పందించి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు శివారులోని పోచమ్మ గుడికి వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. జంగేడు నుంచి గొర్లవీడు గ్రామానికి వెళ్లే మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు రూ. 60 లక్షలతో ఒక బ్రిడ్జి నిర్మాణంతో పాటు పోచమ్మ గుడికి వెళ్లేందుకు సింగరేణి సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్సార్) కింద రూ.10లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

నేడు స్పీకర్ రాక

టేకుమట్ల: మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, ఎంపేడు గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్ల శంకుస్థాపనకు గురువారం స్పీకర్ మధుసూధనాచారి రానున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, ఎంపేడు సర్పంచ్ కొలిపాక రాజేశ్వరి తెలిపారు.

రాయితీపై ఎల్ఈడీ బల్బులు

మొగుళ్లపల్లి: విద్యుత్‌ను పొదుపు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు రాయితీపై ఎల్ఈడీ విద్యుత్ దీపాలను సరఫరా చేయనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అన్వేష్ తెలిపారు. మొదటి విడతగా మండలానికి 25 వేల దీపాలను మంజూరు చేశారని ఆయన అన్నారు. 9వాట్ల ఎల్ఈడీ బల్బు మార్కెట్‌లో రూ.120 నుంచి రూ.130 వరకు ఉంటుందని రాయితీపై ఒక బల్బును రూ.65కే రేపటి నుంచి మండల ప్రజలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విద్యుత్‌ను ఆదా చేయాలని కోరారు.

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న డాక్టర్ విజయ్‌చందర్, పాలకవర్గ సభ్యులు



ఐఆర్‌సీఎస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్

- కలెక్టర్‌ను కలిసిన కొత్త కమిటీ
- పలువురి అభినందనలు

హన్మకొండ అర్బన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం హన్మకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ భవన్‌లో చైర్మన్ స్థానం కోసం నిర్వహించిన ఎన్నికలో డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, మన్నె నాగయ్య పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, వరంగల్ ఆర్డీఓ కుక్కల వెంకారెడ్డి ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు అనంతరం చైర్మన్‌గా విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు.

రవీందర్‌రావు మరణంతోనే ఎన్నికలు..

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ టి.రవీందర్‌రావు మరణంతో చైర్మన్ స్థానం కాళీ అయింది. ఇంతకాలం కాళీగా ఉన్న ఈ పోస్టుకు ఇటీవల ఆర్డీఓ నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా గెలిచిన విజయ్‌చందర్‌రెడ్డిని రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు శాలువా, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

కలెక్టర్ అభినందనలు..

ఐఆర్‌సీఎస్‌కు నూతన చైర్మన్‌గా ఎన్నికైన విజయ్‌చందర్‌రెడ్డితో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు, పాలకమండలి సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ అమ్రపాలి కాటాను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, కోశాధికారి నాగయ్య, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, డాక్టర్ విజయలక్ష్మి, జయశ్రీ, పెద్ది వెంకటనారాయణ, హరిప్రసాద్, రవీందర్‌రావు, శివకుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ



సుబ్రహ్మణ్యశర్మ

కేయూ క్యాంపస్: తెలంగాణలో ఎంసీఏ, ఎంబీఏలో ప్రవేశాలకుగానూ 2018–2019 విద్యాసంవత్సరంలో నిర్వహించబోయే ఐసెట్ –2018 నిర్వహణ బాధ్యతలను కేయూ కు అప్పగించారు. ఐసెట్ కన్వీనర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఎం.సుబ్రహ్మణ్యశర్మను రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియమించింది. కేయూ ఇప్పటికే ఆరు సంవత్సరాల పాటు వరసుగా ఐసెట్ నిర్వహణ చేస్తూ వస్తుంది. ఆరుసార్లు కూడా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఓంప్రకాశ్ కన్వీనర్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ఐసెట్‌ను పకడ్బందీగా నిర్వహించారు. ఆయన కొన్నినెలల క్రితమే ఉద్యోగ విరమణ పొందారు. ఏడోసారి కూడా కేయూకే ఐసెట్ నిర్వహణ బాధ్యతలు దక్కాయి. హన్మకొండలోని వడ్డేపల్లికి చెందిన ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ 37 సంవత్సరాలుగా బోధనా, పరిశోధనా అనుభవం కలిగి ఉండి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల డీన్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్‌గా, మూడు సార్లు యూనివర్సిటీ బడ్జెట్ కమిటీ చైర్మన్‌గా ఉండి బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టే బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. ఐసెట్ 2018ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యశర్మ తెలిపారు.

ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి



సీపీ సుధీర్‌బాబును కలిసిన పదోన్నతి పొందిన ఎస్సైలు

వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్సైలుగా పనిచేస్తున్న ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన వారిలో ఎస్.కుమారస్వామి, కె.ఎల్లయ్య, ఎం.మల్లారెడ్డి, ఎం.ఆరవిందచారి, బి.కవిరాజు, ఎ.కట్టమల్లు ఉన్నారు. పదోన్నతి పొందిన అధికారులు బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్స్ అడిషన్ డీసీపీ అశోక్‌కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుత్ర కామేష్టి యాగం పూర్తి



యాగంలో పాల్గొన్న దంపతులు



యాగం చేయిస్తున్న ఆచార్య సత్యవీర్ స్వామిజీ, పక్కన యోగా సిద్ధిరాములు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రం నాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. ఇతర వివరాలకు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.

మరుగుదొడ్ల మరమ్మతుపై పట్టింపేది

- మేడారంలో అధ్వానంగా టాయిలెట్లు
- జాతర సమీపిస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో భక్తులు

ఎస్ఎస్‌తాడ్వాయి(ములుగు): మేడారం ఎండోమెంట్ కార్యాలయం లోని మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. జాతర సమీపిస్తున్న అధికారులు మరుగుదొడ్ల మరమ్మతు చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుతం జాతరకు వస్తున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 30 శాశ్వత మరుగుదొడ్లు ఉండగా వాటి తలుపులు ఊడిపోయాయి. నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. ఆ పరిసర ప్రాంతాల్లో దుర్వాస వెదజల్లుతోంది. ఆలయానికి చెందిన గదులను భక్తులకు అద్దెకు ఇస్తున్నా అధికారులు మరుగుదొడ్లను మాత్రం పట్టించుకోవడం లేదు. మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. మహాజాతర ఏర్పాట్లు బిజీబిజీగా సాగుతున్నా వీటిని మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి జాతరకు ఈ మరుగుదొడ్లకు మరమ్మతు చేపడుతున్న అధికారులు ఈ సారి పట్టించుకోవడం లేదు. జాతర అనంతరం టాయిలెట్ల మెయింటనెన్స్ చర్య సరిగా చేపట్టకపోవడంతో ప్రతి జాతరకు మరమ్మతు చేపట్టాల్సిన పరిస్థితి. భక్తుల ఇబ్బందులు పరిగణించి అధికారులు మరుగుదొడ్ల మరమ్మతు చేపట్టి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.


మరమ్మతులకు నోచుకోని మరుగుదొడ్లు

మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలి


హాజరైన మహిళలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3ను మహిళ ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంపీ రమణ డిమాండ్ చేశారు. పట్టణంలోని గ్రామిక భవనంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187 జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెలిశెట్టి రాజేశ్వరీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు సావిత్రి బాయి ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. మహిళల కోసం దేశ వ్యాప్తంగా 56 పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యావ్యాప్తికి కృషి చేసిందన్నారు. టీమాస్ నాయకులు బందు సాయిలు, బొట్ల చక్రపాణి, చేపూరి ఓదెలు, సకినాల మల్లయ్య, తిరుపతి, పావని, సంధ్య, రాజమ్మ, తిరుమల, లక్ష్మి పాల్గొన్నారు.

వనదేవతలకు ఎమ్మెల్సీ బాలసాని మొక్కులు


ఎత్తు బెల్లం తులాభారం వేసుకుంటున్న ఎమ్మెల్సీ

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క- సారలమ్మ అమ్మవార్లను ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీనారాయణ ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కు చెల్లించారు. ఎమ్మెల్సీ దంపతులకు ఆలయ పూజారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం కండువా కప్పి వారిని సన్మానించారు.

వారంలోగా షాపులు తొలగించాలి

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేటలోని రామప్ప ఆలయం వెనుక భాగంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరంగా చర్య తీసుకుంటామని ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లునూరి శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం రామప్ప ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు లేకుండా ఆలయం ప్రవేశ మార్గం వైపు షాపులను ఏర్పాటు చేసుకుంటున్న వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రామప్పను వారసత్వ సంపదగా గుర్తించేందుకు యూనెస్కో ఆధ్వర్యంలో ప్రతిపాదనలు పంపించిందని ఈ మేరకు ఆలయ సమీపంలో ఎలాంటి శాశ్వత కట్టడాలు చేపట్టవద్దన్నారు. వారం రోజుల్లో కట్టడాలను తొలగించుకోవాలని సూచించారు. వ్యాపారులకు నోటీసులు జారీచేయాలని ఆర్ఐ రాజకుమారికి ఆదేశించారు. కట్టడాలు తొలగించని పక్షంలో చట్టపరంగా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రామప్ప దేవాలయ సమీపంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నామని అధికారులు సహకరించాలని కోరారు.

కార్మికులకు క్వార్టర్లు కేటాయించాలి


కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు క్వార్టర్లు కేటాయించేందు కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు రాజేందర్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏరియాలోని కేటీకే ఒకటో గని కార్మికులను ఆయన కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఏడాది కాలంగా క్వార్టర్స్ కేటాయించకపోవడంతో కార్మికులు వేల రూపాయలు అద్దె చెల్లించాల్సి వస్తోందని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టడం లేదన్నారు. మజ్దూర్ ప్రమోషన్లు చేపట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఐటీ రద్దు చేయాలని, అన్ని గనులపై యాక్టింగ్ ప్యానల్ లిస్ట్ వేయాలన్నారు. సీఈఆర్ కట్టింగ్‌లను రద్దు చేయాలని, సీఎంపీఎఫ్ చిట్టీలు అందించాలని, నాణ్యమైన పనిముట్లు, రక్షణ కవచాలు అందించాలన్నారు. అశోక్, నర్సింగరావు, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, బాలరాజు, రవి, మల్లేష్, ముత్యాల రమేష్, బండి శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

బిల్ట్ సమస్యను పరిష్కరించాలి

ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్‌కు వినతి


సంజీవరెడ్డికి మెమోరాండం ఇస్తున్న నాయకులు

మంగపేట(ములుగు): కమలాపురం బిల్ట్ సమస్యను పరిష్కరించాలని కార్మిక జేఏసీ నాయకులు బుధవారం ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ జి.సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వరంగల్ హరిత హోటల్‌లో కలిసి కార్మిక సంఘం నాయకులు సమస్యను వివరించారు. ఫ్యాక్టరీ మూతపడి నాలుగేళ్లు అవుతోందని, యాజమాన్యం 32 నెలలు వేతనాలు పెండింగ్‌లో పెట్టిందని పేర్కొన్నారు. కార్మికుల ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికే 30 మంది కార్మికులు మానోవేదనతో మృతి చెందారని పేర్కొన్నారు. బిల్ట్ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

సీఎంకు లేఖ రాసిన మల్లు భట్టి విక్రమార్క

బిల్ట్ పరిశ్రమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినట్లు బిల్ట్ జేఏసీ నాయకులు తెలిపారు. బిల్ట్ పరిశ్రమ పరిస్థితి, కార్మికులు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై లేఖ రాశారన్నారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించి, కార్మికులకు వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని లేఖలో కోరినట్లు వారు తెలిపారు.

అపూర్వ సమ్మేళనం


రామప్పలో కలిసిన ఇల్లందు జెడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు

వెంకటాపురం(ఎం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు 21 ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మండలంలోని రామప్పలో బుధవారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. అనంతరం వారి అనుభవాలు, జీవిత విశేషాలను పంచుకున్నారు. యాభై మంది పూర్వ విద్యార్థులు ఒక వేదికపై కలుసుకోవడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

సంక్షిప్తం

జాతీయ హోదా సాధించిన తర్వాతే తిరిగి రావాలి


మాట్లాడుతున్న అప్పం కిషన్

కోల్‌బెల్ట్: ఢిల్లీకి వెళ్లిన మంత్రులు మేడారం మహాజాతరకు జాతీయ హోదా సాధించే తెలంగాణలో అడుగుపెట్టాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవుడి పేరుతో జిల్లా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించిన మేడారం జాతరకు సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అధికారపార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఢిల్లీ నుంచి మేడారం జాతరకు జాతీయ హోదా సాధించిన తర్వాతే తిరిగి రావాలని డిమాండ్ చేశారు. రాజు, నరేష్, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ఎయిర్‌టెల్ టవర్



ఎస్ఎస్‌తాడ్వాయి: సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సేవలను అందించేందుకు తాత్కాలిక టవర్‌ను ఏర్పాటుచేయనున్నారు. జాతరలో భక్తులకు ఎయిర్‌టెల్ 4జీ ఇంటర్నెట్ సేవలను అందించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. మేడారంలో ఇప్పటికే ఐడియా, బీ ఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులో ఉండగా ఎయిర్‌టెల్ సేవలు అందుబాటులోకి రావడంతో జాతరలో అన్ని నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మంత్రి హామీతో దీక్షల విరమణ

గోవిందరావుపేట(ములుగు): అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామని గిరిజన సంక్షేమ, పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ హామీ మేరకు గ్రామస్తులు బుధవారం దీక్షలను విరమించారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని కోరుతూ 36 రోజులుగా గోవిందరావుపేట గ్రామస్తులు రిలే దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం మంత్రి చందూలాల్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన గ్రామస్తులతో మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇవ్వడంతో దీక్ష చేస్తున్న వారు విరమించారు. మధ్యాహ్నం మునిగాల వెంకన్న నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించడం ఒకటే కాదు.. ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడం కూడా అత్యంత కీలకమైన అంశం. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూనే ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవాలి. అప్పడే సుస్థిర వ్యవసాయానికి బాటలు పడుతాయి. మరి ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పంటలకు ప్రధాన అవసరాలైన నీరు, ఎరువులను సమర్ధవంతంగా అందించాల్సి ఉంటుంది. నీటి యాజమాన్యంలో సూక్ష్మ సేద్యం విప్లవాత్మక శకానికి నాంది పలికింది. డ్రిప్, మైక్రో స్ప్రింక్లర్లు, మైక్రో జెట్స్ ద్వారా సూక్ష్మ పద్ధతిలో నూటికి నూరుపాళ్లు నీటి పొదుపు చేయొచ్చు. సూక్ష్మసేద్యానికి కొద్దిపాటి మార్పులతో నీటిని, ఎరువులను సమపాళ్లలో అందించేందుకు కూడా ఉపయోగించవచ్చు. దీనినే ఫర్టిగేషన్ అంటారు. ఫర్టిగేషన్ అనేది ఎరువులను మొక్కలకు అందించే మంచి సామర్థ్యం గల పద్ధతి.

- చెన్నారావుపేట(నర్సంపేట)

ఫర్టిలైజర్, వెంచూరి ట్యాంకు గురించి వివరిస్తున్న ఉద్యానశాఖ అధికారిని సుహాసిని



సుస్థిర సాగుకు సుగమం

ఎరువులు, నీటిని సమపాళ్లలో అందించడమే ఫర్టిగేషన్

- సబ్సిడీపై అందిస్తున్న ప్రభుత్వం
- పలు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

ప్రయోజనాలివే..

నీటి ద్వారా వేసిన ఎరువులు నేరుగా మొక్క వేర్లకు అందడం వల్ల మొక్కలు అధిక ఉత్పత్తిని ఇస్తాయి. నాణ్యత అధికంగా ఉంటుంది.

- ఎరువులను చిన్న చిన్న మోతాదులో ఎక్కువసార్లు ఇవ్వడం వల్ల మొక్కల పెరుగుదల రేటు అధికమవుతుంది. సమయం, కూలీల ఖర్చు ఆదా అవుతుంది.
- తగిన సమయంలో తక్కువ మోతాదులో ప్రతీసారి మొక్కల వేర్ల దగ్గర పోషకాలు అందించడం వలన ఎరువులు వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా, వేసిన ఎరువుల భూమిలోపలి పొరలలోకి ఇంకి పోకుండా ఉంటాయి.
- ఎరువులు వేయడానికి సాధారణ పద్ధతి కంటే మూడో వంతు మాత్రమే ఖర్చు అవుతుంది.
- ఫర్టిగేషన్ వల్ల పంట దిగుబడి 25–30 శాతం పెరుగుతుంది. ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉండటం వల్ల ఎరువులకు అయ్యే ఖర్చును 25–30 శాతం వరకు ఆదా చేయవచ్చు.
- ఈ పద్ధతి వలన మొక్కల వేర్లకు ఎలాంటి హాని జరగదు.
- అన్ని వాతావరణ పరిస్థితుల్లో, ఎగుడు దిగుడు నేలల్లో కూడా ఈ పద్ధతిని ఉపయోగించవచ్చును. వాతావరణ కాలుష్యం, నేల కాలుష్యాలను తగ్గించవచ్చు.
- ఎరువులను తాకుట, కలుపుట, కరిగించుటలో ఉండే ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు.
- ఫర్టిగేషన్ పద్ధతి వల్ల ప్రజలకు, పక్క పొలంలో వేసిన పంటలకు రసాయనిక ఎరువుల తాకిడి ఉండదు.
- స్థూల, సూక్ష్మ ధాతువులను ఒకేసారి సాగునీటితో మొక్కలకు అందించవచ్చు.
- ఆమ్లగుణం కలిగిన ఎరువులను ఉపయోగించడం వల్ల డ్రిప్పర్లలో కరుగని ఎరువులు పేరుకుపోకుండా చేసి వాటిని శుభ్రపరుస్తాయి.

అనువైన పంటలు

పండ్ల మొక్కలు: ద్రాక్ష అరటి, దానిమ్మ, నిమ్మ, బత్తాయి. మామిడి, సీతాఫలం, సపోట, జామ, అనాస, బొప్పాయి, ఉసిరి, లిచ్చి, పుచ్చకాయ స్ట్రాబెర్రి.
కూరగాయలు: టమాట, మిరప, క్యాప్సికమ్, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ఉల్లి, బెండి, వంకాయ, సొరకాయ, బీరకాయ, బఠాణీ, పాలకూర.
పూలమొక్కలు: బంతి, చామంతి, మల్లె, రోజా, జర్బెరా, కార్నేషన్, అంతురియం, ధాలియం.
సుగంధద్రవ్య మొక్కలు: పసుపు, లవంగం, పుదీన.
వాణిజ్యపంటలు: కొబ్బరి, జీడిమామిడి, తేయాకు.
ఫారెస్ట్ మొక్కలు: టేకు, వెదురు
నూనె మొక్కలు: వేరుశనగ, ఆయిల్ ఫామ్, పొద్దుతిరుగుడు
అరటిలో ఫర్టిలేషన్ షెడ్యూల్ డ్రిప్ పద్ధతిలో ఎరువులను ఇవ్వడం వలన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా 40–50 శాతం నీటి వినియోగం తగ్గుతుంది.

ఫర్టిగేషన్‌కు అనుకూలమైన ఎరువులు	ఎన్-పీ-కే (నైట్రోజన్-పాస్పరస్-పొటాషియం)
యూరియా	46–0–0
అమ్మోనియం నైట్రేట్	34–0–0
అమ్మోనియం సల్ఫేట్	21–0–0
కాల్షియం నైట్రేట్	16–0–0
మెగ్నీషియం నైట్రేట్	11–0–0
యూరియా అమ్మోనియం నైట్రేట్	32–0–0
పొటాషియం నైట్రేట్	13–0–46
మోనో అమ్మోనియం పాస్ఫేట్	12–61–0
పొటాషియం క్లోరైడ్	0–0–25
పొటాషియం సల్ఫేట్	0–0–50
పొటాషియం థయో సల్ఫేట్	0–0–25
మోనో పొటాషియం పాస్ఫేట్	0–52–34
పాస్ఫారిక్ ఆమ్లం	0–25–0
పాలీఫీడ్	19–19–19
పాలీఫీడ్	20–20–20
మల్టీ	13–0–45

రైతులకు మేలు



ఫర్టిగేషన్ పద్ధతి ద్వారా నీరు, ఎరువులను రెండింటిని మొక్కకు ఒకేసారి తగినంత సమపాళ్లలో అందించవచ్చు. దీని ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చు. సబ్సిడీలో రైతులకు ఫర్టిగేషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

- లింగాల సుహాసిని,
డివిజన్ ఉద్యానవనశాఖాధికారి

మొక్క నాటిన తర్వాత	ఎరువులు	ఎకరానికి/కిలో
0–45 రోజులు	19–19–19	2.2 కిలోలు
	13–0–46	1.77 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
91–135 రోజులు	0–52–34	0.88 కిలోలు
	13–0–46	2.66 కిలోలు
	యూరియా	1.11 కిలోలు
136–180 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
181–226 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	2.22 కిలోలు
227–270 రోజులు	13–0–46	2.66 కిలోలు
271–300 రోజులు	13–0–46	2.66 కిలోలు

కలుపకూడని ఎరువుల పట్టిక

- కాల్షియం నైట్రేట్‌ను అమ్మోనియం నైట్రేట్‌తో కలుపకూడదు
- కాల్షియం నైట్రేట్‌తో పొటాషియం సల్ఫేట్ కలుపకూడదు.
- కాల్షియం నైట్రేట్ అమ్మోనియం పాస్ఫేట్‌తో కలపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో ఐరన్/జింక్/కాపర్/ మాంగనీస్–సల్ఫేట్స్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మాంగనీస్ సల్ఫేట్ వ్యతిరేకం
- కాల్షియం నైట్రేట్‌తో పాస్ఫారిక్ ఆమ్లం సరికాదు
- అమ్మోనియం పాస్ఫేట్‌తో సల్ఫేట్ ఆఫ్ ఐరన్, జింక్ కాపర్, మాంగనీస్ కలుపొద్దు.
- అమ్మోనియం పాస్ఫేట్ తో మెగ్నిషియం సల్ఫేట్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మెగ్నిషియం సల్ఫేట్ వ్యతిరేకం.


ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న అరటితోట



సబ్సిడీ వివరాలు..

సబ్సిడీపై రైతులకు డ్రిప్ అందించడం జరుగుతుంది.. డ్రిప్‌తో పాటు ఫర్టిగేషన్ కూడా ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ. 14,744, బీసీలు రూ. 25,713, ఓసీలు(5 ఎకరాలకు పైగా ఉన్నవారు మాత్రమే)రూ.36,682 చెల్లించాల్సి ఉంది. కావాల్సిన వారు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించొచ్చు.


ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న పుచ్చ తోట



మేడారంలో వనదేవతల గద్దెల ప్రాంగణం(ఫైల్)



పసుపు,కుంకుమలే ప్రతిరూపాలు



మది నిండా భక్తి భావనలు.. సంప్రదాయ పూజలు, మహిమ గల తల్లులు..పులకరించే ప్రకృతి సోయగం..పరవశించే భక్త జన ప్రవాహం.. పొర్లు దండాల కోలాహలం..శివసత్తుల పూనకాలు.. పసుపు..కుంకుమలే అమ్మల ప్రతిరూపాలు.. ఇదండీ మేడారం ప్రత్యేకత.. కోరిన కోర్కెలు తీర్చే తల్లులను దర్శించుకునేందుకు రెండేళ్లకోసారి భక్త కోటి జనం తరలివచ్చే ఈ వేడుకలను చూసేందుకు ఒళ్లంతా కళ్లు చేసుకోవాల్సిందే. అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం వర్ధిల్లుతోంది. ప్రకృతి ఒడిలో వెలిసిన గ్రామం మేడారం. ఇక్కడ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న భక్తులకు సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం. చిలుకలగుట్ట సమ్మక్క, కన్నెపల్లి సారలమ్మ, జంపన్నవాగు, జువ్విచెట్టు, పసుపు, కుంకుమల విశిష్టతపై మహాజాతర సందర్భంగా భక్తులకు 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం

- ఎస్ఎస్ తాడ్వాయి

- భక్తుల కొంగు బంగారం అమ్మవార్లు
- సంపెంగ వాగే జంపన్న వాగు
- పొంగిపొర్లుతున్న భక్తిభావం

కన్నెపల్లి సారలమ్మ..


సమ్మక్క కూతురు సారలమ్మ గుడి కన్నెపల్లిలో ఉంది. ఇది మేడారానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామస్తులు సారలమ్మను ఇంటి ఆడబిడ్డగా భావిస్తారు. సంతానం కోసం మహిళలు తడిబట్టలతో స్నానం చేసి గుడి ముందు వరం పడతారు. జాతర సమయంలో సారలమ్మను గద్దెపైకి తీసుకెళ్లేటప్పుడు వీరిని దాటుకుంటూ వెళ్తారు. ఇలా చేస్తే సంతాన భాగ్యంతోపాటు దుష్టశక్తుల నుంచి రక్షణ ఉంటుందని భక్తుల నమ్మకం.


సారలమ్మ గద్దె


సమ్మక్క గద్దె

చిలుకలగుట్ట సమ్మక్క..

ఈశాన్య దశలోని చిలుకలగుట్టపై సమ్మక్క తల్లి కొలువుదీరింది. మేడారాన్ని రాజధానిగా చేసుకుని పాలన సాగించిన పగిడిద్దరాజు భార్యే సమ్మక్క. కాకతీయ సేనలను గడగడలాడించిన ధీశాలి. ఆమెను ఎదుర్కోలేని సేనలు దొంగచాటున వెన్నులో బల్లెం దించాయి. దీంతో యుద్ధ రంగం నుంచి చిలుకలగుట్టపై వెళ్లిన సమ్మక్క అంతర్ధానమైంది. ఆ తర్వాత కుంకుమ భరిణె రూపంలో భక్తులకు రెండేళ్లకోసారి దర్శనమిస్తోంది. మేడారంలో సమ్మక్క గుడి ఉంది. పూజారులు తల్లి పూజా సామగ్రిని ఈ గుడిలో భద్రపరుస్తారు.



పగిడిద్దరాజు

సమ్మక్క భర్త పగిడిద్దరాజు కాకతీయ సేనలను ఎదురించిన ధీరుడు. ఆయన ఆలయం కొత్తగూడ మండలం పూనుగొండలో ఉంది. ఇది మేడారానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. సమ్మక్క గద్దెకు చేరడానికి ముందే పగిడిద్దరాజును ఇక్కడికి తీసుకొస్తారు. జువ్వి చెట్టుపై నాగుపాము రూపంలో దర్శనమిస్తాడని, ఎంత మంది భక్తులు వచ్చారో వీక్షిస్తుంటారని ప్రతీతి. సమ్మక్క గద్దె పక్కన ఉన్న జూవ్వి చెట్టును ఎంతో మహిమగలదిగా భక్తులు చెప్పుకుంటారు. సంతాన భాగ్యం కోసం మహిళలు జువ్వి చెట్టుకు ముడుపులు కడతారు.

బండారి..

తల్లుల గద్దెలపై భక్తులు ఉంచిన పసుపు, కుంకుమలను బండారి అని పిలుస్తారు. భక్తులు తాము తెచ్చిన బండారిని గద్దెల వద్ద ఉంచి అక్కడ ఉన్న బండారిని తీసుకెళ్తారు. సమ్మక్క పసుపు, కుంకుమ ఉన్న భరిణె రూపంలో ఉండడంతో ఈ బండారిని అమ్మల ప్రతిరూపాలుగా భావిస్తారు.

సంపెంగవాగే జంపన్నవాగు..

సమ్మక్క కొడుకే జంపన్న. కాకతీయ సేనలతో జరిగిన యుద్ధంలో సంపెంగవాగు వద్ద జంపన్న వీర మరణం పొందారు. అప్పటి నుంచి దీనికి జంపన్నవాగు అని పేరు వచ్చింది. అమ్మల దర్శనానికి వచ్చిన భక్తులు ముందుగా ఇక్కడ పుణ్య స్నానాలు చేస్తారు. కన్నెపల్లి మేడారం మధ్యలో ఈ వాగుపై రెండు వంతెనలు నిర్మించారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే జాతర సందర్భంగా లక్నవరం సరస్సు నుంచి భక్తుల పుణ్య స్నానాల కోసం నీటిని విడుదల చేస్తారు.


మేడారంలోని జంపన్నవాగు

అమ్మల వద్దకు ఆనందంగా..

మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు బుధవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంప్నవాగు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీరసారె, ఎత్తు బెల్లం, కానుకలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఏడాదంతా తమకు శుభాలు కలగాలని మొక్కుకున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో పోలీసులు మేడారంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వాహనాలను మేడారం లోపలికి రాకుండా బయటకు మళ్లించారు. సీఐ బలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

- ఎస్ఎస్‌తాడ్వాయి


భక్తులతో కిక్కిరిసిన సమ్మక్క గద్దె


వనదేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న సీఐ బాలాజీ


అమ్మవారి బొట్టు పెడుతున్న సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య


యాటకు కల్లుసారా పోస్తున్న భక్తులు


మేడారంలో కొనుగోళ్ల సందడి

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్

మహబూబాబాద్ రూరల్: ప్రభువైన యేసుక్రీస్తు అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్‌లో గల యేసుశక్తి సహవాస దేవాలయంలో చర్చి బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్ అధ్యక్ష తన రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ సమావేశ కలయిక వేడుకను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా బిషప్ శాంతిసాగర్ మాట్లాడుతూ.. ఇండిపెండెంట్స్ బిషప్స్ ద్వారా క్రైస్తవ సంఘాల మనుగడ అభివృద్ధి చెందుతుందన్నారు. బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్, షీబారాణి, పాస్టర్ లివింగ్‌వాటర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారి పర్యటన వాయిదా

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి బుధ, గురు, శుక్ర వారాల్లో నిర్వహించాల్సిన జిల్లా పర్యటన వాయిదా పడినట్లు డీపీఓ మహమూది తెలిపారు. ఈమేరకు రాష్ట్ర పీఆర్ శాఖనుంచి సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. కాగా గురువారం ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఐదు జిల్లాల కలెక్టర్లు, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే కలెక్టర్ల బదిలీలతో అర్బన్ కలెక్టర్ మినహా మిగతా జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు ఉన్నందున సమీక్ష వాయిదా వేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సమీక్షకు సంబంధించి ఇప్పటికే సమాచార సేకరణ, పుస్తకాల ముద్రణ వంటి కార్యక్రమాలు జిల్లా పంచాయతీ అధికారులు సిద్ధం చేసి ఉంచారు.

112 ఏళ్ల చరిత్రలో మొదటిసారి..

- కాజీపేట రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో టోర్నమెంట్స్ ప్రారంభం
- జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించిన డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 112 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి ఇంటర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్స్ ఓపెన్ టు ఆల్ డీఆర్ఎం ట్రోఫీ–18 పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్స్‌ను ప్రదీప్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి బిలియర్డ్స్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కాజీపేటలో ఆల్ ఇండియా రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్ జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ డీఆర్ఎం ట్రోఫీకి పలు రైల్వే డివిజన్ల నుంచి వచ్చిన కార్మికులు తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. అనంతరం రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ కె.యాదవరెడ్డి, ఏరియా ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, స్టేషన్ మేనేజర్ పి.సుధాకర్, కాజీపేట సీఐ అజయ్, చీఫ్ క్రూ కంట్రోలర్ జోసెఫ్ కుమార్ మాట్లాడారు. టోర్నమెంట్‌లో క్యారమ్స్‌కు 140 జట్లు, స్నూకర్స్‌కు 80 జట్లు, బిలియర్డ్స్‌కు 60 జట్లు వచ్చాయని ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ సుదర్శన్ తెలిపారు. రైల్వే సీసీఎస్ డైరెక్టర్ పి.వేదప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ట్రెజరర్ ఎం.రాజయ్య, పి.రాజు, అనిల్, జానీ కార్మికులు పాల్గొన్నారు.

12 వరకు పోటీలు..

ఈనెల 12వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చెన్నై, కర్ణాటక, ముంబై రాష్ట్రాల్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హుబ్లీ, పూణె, ముంబై, బుషావల్ రైల్వే డివిజన్ల నుంచి సుమారు 500 మంది రైల్వే క్రీడాకారులు కాజీపేటకు చేరుకున్నారు. ఈ టోర్నమెంట్స్‌లో క్యారమ్స్ సింగిల్స్, డబుల్స్, స్నూకర్స్, బిలియర్డ్స్ క్రీడలు నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్స్‌లో పాల్గొనడానికి వచ్చిన రైల్వే కార్మికులకు రైల్వే కమ్యూనిటీ హాల్ భవనం, రైల్వేమజ్దూర్ యూనియన్ కార్యాలయం, రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం కార్యాలయంలో బస ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ భవనాన్ని విద్యుత్ కాంతులతో సుందరీకరించారు.

ఖేల్

'ఎస్సార్'లో క్రికెట్ పోటీలు ప్రారంభం

- క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ
- త్వరలో నిధుల విడుదల
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేక్


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వివేక్


మాట్లాడుతున్న వరదారెడ్డి

హసన్‌పర్తి: మండలంలోని అన్నాసాగర్‌లోని ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో సౌత్ ఇండియా కాలేజ్ స్థాయి చాంపియన్ టీ–20 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి వివేక్ ముఖ్య అతిథిగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వం సలహాదారుడు గడ్డం వివేక్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలం సేకరించిన వెంటనే నిధులు విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు హెచ్‌సీఏ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16ఏళ్లుగా ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకరిస్తే జాతీయస్థాయి క్రికెట్ పోటీలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ గురురావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రమోద్‌కుమార్, కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కళాశాల డీన్‌లు, కపలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ జట్టు గెలుపు..

ఎస్సార్ కళాశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా క్రికెట్ చాంపియన్ టీ–20 పోటీల్లో తొలి రోజు కేయూ ఇంజనీరింగ్(వరంగల్) జట్టు సీఎంఆర్ఐటీ(హైదరాబాద్) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎంఆర్ఐటీ జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 135 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేయూ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసి గెలుపొందింది. కేయూ జట్టులో జబాజ్ 49 బంతుల్లో 63 పరుగులు సాధించారు. మరో మ్యాచ్‌లో గీతం ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్) జట్టు ఎస్‌బీఐటీ(హైదరాబాద్) జట్టుపై గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కేఎల్ఆర్ సీఈటీ(హైదరాబాద్) జట్టు వాగ్దేవి(వరంగల్) జట్టును ఓడించింది.

ఆర్టీసీ సేవలను విస్తరించాలి

- సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలి
- ఆర్ఎం సూర్యకిరణ్


ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ అధికారులు


మాట్లాడుతున్న ఆర్ఎం సూర్యకిరణ్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో రోడ్డు రవాణా సంస్థ సేవలను భక్తులకు విస్తరింపజేయాలని, సమన్వయంతో కలసి పనిచేయాలని ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ సూర్యకిరణ్ తెలిపారు. మేడారంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జాతరను సవాల్‌గా తీసుకుని ఆర్టీసీలో పెద్ద, చిన్న భేదాభిప్రాయం లేకుండా సమష్టిగా కలిసి పని చేయాలన్నారు. జాతరలో ఆర్టీసీ తరుపున 11వేల మంది విధులు నిర్వర్తించనున్నట్లు తెలిపారు. జాతరలో ఆర్టీసీ సేవలపై ప్రత్యేక సమావేశానికి మేడారం వచ్చిన ఆర్టీసీ మూడు యూనియన్ల నాయకులు, సూపర్‌వైజర్లు, ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డీపో మేనేజర్లతో కలిసి ఆర్ఎం సూర్యకిరణ్ జాతరలో సమర్థవంతంగా పని చేస్తామని అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జాతరలో ఆర్టీసీ అధికారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ భాస్కరన్ అన్నారు. ఎస్పీ మేడారం ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన సందర్భంగా గద్దెల వద్ద ఆర్టీసీ అధికారులు కలిసి మాట్లాడారు. జాతరలో పోలీసు ఆర్టీసీశాఖలు కలిసి పని చేస్తేనే జాతర సక్సెస్ అవుతుందన్నారు. జాతర విజయవంతం చేయడంలో పోలీసులు, ఆర్టీసీశాఖ సేవలే కీలకమని ఆయన పేర్కొన్నారు.

మేడారం ముచ్చట్లు

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు


అధికారుల సూచనలు చేస్తున్న ఎస్పీ

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసుశాఖ తరుపున ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్ అన్నారు. భక్తుల రక్షణ కోసం భద్రత చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామన్నారు. బుధవారం మేడారంలో ఆయన మాట్లాడారు. జాతరలో భక్తుల రద్దీని నియంత్రణకు నూతన టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. జాతర పరిసరాల్లో 150పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనాల ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

క్యాంపులో ఏర్పాట్ల పరిశీలన..

జాతరలో పోలీసు క్యాంపు ఏర్పాట్లను ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీతో కలిసి జిల్లా ఎస్పీ భాస్కరన్ పరిశీలించారు. జాతరలో సీసీ కెమెరాల మానిటరింగ్ కోసం పోలీసు క్యాంపులో ఏర్పాటు చేస్తున్న కంట్రోలర్ గదిని పరిశీలించారు. అనంతరం జాతరలో విధులు నిర్వర్తించే కానిస్టేబుళ్ల కోసం తడకలతో ఏర్పాటు చేస్తున్న గదులను ఆయన పరిశీలించారు. సిబ్బందికి కల్పించనున్న వసతుల ఏర్పాట్లను డీఎస్పీని అడిగి తెలుసుకున్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.


ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





మన భూపాలపల్లి
సాక్షి జయశంకర్
గురువారం । జనవరి । 4 । 2018

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రేగొండ: పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల, మండల విద్యాశాఖ భవనంలో ఎంఈఓ రవీందర్ బుధవారం 2018 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు ఉత్తమ బోధన చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఆలూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి , కార్యదర్శి సూద సాంబమూర్తి, మహిళ ఉపాధ్యక్షురాలు శివరంజని, కొల్లూరి వెంకన్న, ఏ భిక్షపతి, గీతారాణి, వాణి విద్యానికేతన్ డైరెక్టర్ గాజర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.,

ఇసుక లారీలు ఢీ.. డ్రైవర్‌కు గాయాలు

రేగొండ: కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు ఇసుక తరలిస్తున్న లారీలు పరకాల–భూపాలపల్లి ప్రధాన రహదారిపై పరస్పరం ఢీకొని ఓ లారీ డ్రైవర్‌కు గాయాలైన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సథాకర్ తెలిపిన వివరాల ప్రకారం లారీకి ఎదురుగా గొర్రెలు రావడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న మరోలారీ లారీ డ్రైవర్ ఎండీ జాఫర్ లారీని కంట్రోల్ చేయలేక ముందు ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో జాఫర్‌కు గాయాలయ్యాయి. గంట పాటు ట్రాఫిక్ జాం కావడంతో ఎస్సై సథాకర్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

జేవీవీ ఆధ్వర్యంలో 'ఆకాశ వీక్షణం'

రేగొండ: మండలంలోని జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రాత్రి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆకాశ వీక్షణం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. టెలిస్కోప్ సహాయంతో విద్యార్థులు చంద్రుడిలోని క్రైటీరియాను, నక్షత్ర రాశులను, గుర్తించి వాటి గురించి వివరించడం జరిగిందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంటుకు రమేష్, ఉపాధ్యాయులు గిరిబాబు, ప్రసాద్, బ్రహ్మం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

భూపాలపల్లి అర్బన్: విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని తెలంగాణ ఎస్‌ఆర్‌ఐ పోరం, వేకువ పౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కమలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జంగేడులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల విద్యాశాఖ అధికారి దేవానాయక్, ఎస్‌ఎస్‌ఏ సెక్టోరియల్ అధికారిణి శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ జయవసంతలక్ష్మి, ఉపాధ్యాయులు మహేందర్, సదయ్య, శివప్రసాద్, వేణు, అనురాధ పాల్గొన్నారు.

పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సత్యనారాయణ

కోల్‌బెల్ట్: పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భీమనాధుని సత్యనారాయణను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు సత్యనారాయణకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగులు కుసుమ క్రిష్ణమోహన్, గడ్డం సురేష్, గుండా వీరస్వామి, బూర రమేష్, దాసి సమ్మయ్య, మాటేటి శ్రీనివాస్, కుసుమ సుధాకర్, పేరాల రవి, రామోజ్ల రాజశేఖర్ తదితరులు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర సదస్సులో జిల్లా జానపద కళాకారులు..



కోల్‌బెల్ట్: కళాకారుల రాష్ట్ర సదస్సులో జిల్లాకు చెందిన సుమారు వంద మంది కళాకారులు పాల్గొన్నట్లు తెలంగాణ జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి హాజరైనట్లు వెల్లడించారు. అనంతరం కళాకారులకు జీవిత బీమా ఇన్సూరెన్స్ పాలసీకి సంబంధించిన పట్టాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇప్ప కాయల సదానందం, కుంట్ల ఉప్పలయ్య, నాగుల రవి, శోభ, పద్మ, వెంకన్న, లక్ష్మన్, భారతి, లక్ష్మీ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మృతుల కుటుంబాలను 'గండ్ర' పరామర్శ

మొగుళ్లపల్లి: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన లడె లింగయ్య, కుసుంబ చందర్‌రావు, మంద రాములు.. ఇస్సిపేట గ్రామానికి చెందిన పొన్నాల జయపాల్‌రెడ్డి, పర్లపల్లిలో సోమసాని నర్సయ్య, ఇప్పలపల్లి గ్రామంలో కేశెట్టి విశ్వనాథం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబాలను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. అలాగే అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వేముల బుచ్చయ్య, గూడూరి గోపాల్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావు, నర్సింగరావు, యార యల్లారెడ్డి, జోరుక సదయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, లడె మహేందర్, మలహల్‌రావు, విప్లవరెడ్డి, కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చదువుల తల్లీ.. నీకు వందనం

భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.



భూపాలపల్లి రూరల్: కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు



చిట్యాల: మాట్లాడుతున్న ఎస్సై యాసర్ అరాఫత్

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

భూపాలపల్లి రూరల్: సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోత్కు ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం పూలే జయంతి వేడుకలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ వెంకటరమణ, ప్రవీణ్, భీమనాధుని సత్యనారాయణ, సదానందం, శ్రీదేవి, హేమవతి, స్పందన, అనిల్, శ్రీనివాసులు, మట్టి సర్వేష్, కుమారి భగత్, రాజేందర్, లక్ష్మీబాయ్, సరిత, స్వప్న, తేజశ్రీ పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలి

చిట్యాల: దేశానికి సేవ చేసిన మహనీయుల జీవితాలను విద్యార్థులు అధ్యయనం చేయాలని ఎస్సై యాసిర్ అరాఫత్ అన్నారు. స్వేరోస్ మండల నాయకులు గుర్రం తిరుపతి, మాదాసు విక్రమ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పుల్లూరి రమాదేవి, ఏవైఎస్ జిల్లా కోకన్వీనర్ పుల్ల మల్లయ్య, హైస్కూల్ హెచ్‌ఎం రమేష్, టీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ: మండలంలోని రంగయ్యపల్లె అంబేద్కర్ యుజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. విశ్వతేజ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సంపత్, చిలువేరు ప్రతాప్, నాగరాజు, శ్రీమాన్, చిరంజీవి, నాగరాజు,సురేష్, పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను పట్టణంలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వేరోస్ ఈస్ట్‌జోన్ ప్రధాన కార్యదర్శి మందుల వెంకన్న మాట్లాడారు. సావిత్రిపూలే స్త్రీలకు ప్రత్యేక విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో పాఠశాలలను స్థాపించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుమన్, రమేష్‌బాబు, శేఖర్, శేఖర్, నరేష్, శంకర్, తిరుపతి, విక్రమ్, భాస్కర్, యాకుబ్, రఫీక్ మహ్మద్, రాజబాబు, వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వేరోస్ మండల అధ్యక్షులు సోమిడి లింగమూర్తి, హెచ్‌ఎం శ్రీనుబాబు, శంకరయ్య, ఎర్రల ప్రవీన్, సాంబయ్య, అస్మజ్, సుమన్, సురేష్, దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్యాయం చేస్తే ఉద్యమిస్తాం

ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ 'గండ్ర'



మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల: గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇచ్చిన నివేశన స్థలాల పట్టాలను రద్దు చేసి అన్యాయం చేస్తే పేదల పక్షాన ఉద్యమిస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జూకల్లు, చల్లగరిగె గ్రామాల్లో పట్టాదారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపారు. గతంలో పట్టా ఇచ్చిన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు చేస్తూ, నూతనంగా ఎంపికైన లబ్ధిదారులకు నివేశన స్థలం కొనుగోలు చేసి ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు గొర్రె సాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పిట్ట సురేష్‌బాబు, నాయకులు పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, దామెర రాజు, కట్టకోల్ల రాజు, గుర్రం మహేందర్, మాదాసు స్వామిదాస్, పుట్టపాక మహేందర్, చాడ ఆనందరెడ్డి, క్యాతం అనిల్‌కుమార్, రవి, పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆర్డీఓకు వినతి

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వం తమకు పంపిణీ చేసిన భూమిలో ఇతరులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించవద్దని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో బుధవారం లబ్ధిదారులు భూపాలపల్లి ఆర్డీవో వీరబ్రహ్మచారికి వినతిపత్రం అందజేశారు.

ముగ్గులు మన సంస్కృతికి చిహ్నం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తిరెడ్డి



ముగ్గును పరిశీలిస్తున్న కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: ముగ్గలతో మన సంస్కృతికి చిహ్నమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. వివేకానందుని 156వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని పంబాపూర్ గ్రామంలో బుధవారం గుండవేని కృష్ణ అధ్వర్యంలో ముగ్గలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీర్తిరెడ్డి హాజరయ్యారు. పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. నాయకులు రాంబాబు, రాజేందర్, పులుగుజ్జు రాజు, గాధం దేవేందర్, రమేష్, సమ్మయ్య, అశోక్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జక వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్లు, టానిన్లు, రెసిన్లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్లు, రెసిన్లు, టానిన్లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్క

10th Class Special
బయాలజీ (తె.మీ.)

లాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. **అనుబంధ విసర్జకావయవాలు**
i) **ఊపిరితిత్తులు:** CO_2, నీటి ఆవిరి
ii) **చర్మం:** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) **కాలేయం:** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) **పెద్దపేగు:** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.

కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.


మూత్రపిండం నిలువుకోత

ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్బుక్లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?

1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?

1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో 'భాషణం'లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో 'విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్-2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్-2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్-2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్-2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి - రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని 'స్తబ్దాంశం' అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్-2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్-2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. 'ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి' అని చెప్పే వాదం ఏది? *(టెట్-2012)*
1) బౌ-వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్-2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను 'మేథస్సు ప్రసరించే కాంతి'గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ష్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను 'బహుముఖ వ్యవస్థ'గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. 'ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష' అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. 'డింగ్‌డాంగ్ వాదానికి' మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
4) పూపూ వాదం - కొండెకల్

8. 'మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది' అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. 'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది' అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష - స్థానిక భాష
3) ప్రథమ భాష - అధికార భాష
4) పైవన్నీ

11. 'శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందను కుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.

10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవు తుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి



కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి








ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

ప్రజా సేవకే.. జీవితం అంకితం

- శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి
- నాపాక ఆలయంలో ప్రత్యేక పూజలు
- చిట్యాలలో రాత్రి పాదయాత్ర
- చల్లగరిగెలో స్పీకర్ ప్రగతి నిద్ర


నాపాక ఆలయంలో పూజలు చేస్తున్న స్పీకర్


సివిల్ ఆస్పత్రిలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూదనాచారి

చిట్యాల(భూపాలపల్లి):

ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేస్తానని శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. స్పీకర్ చేపట్టిన పల్లెప్రగతి నిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు మండలంలోని నైన్‌పాక గ్రామంలో నాపాక ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అనంతరం చింతలపల్లిలోని పెద్దమ్మతల్లి, శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో స్పీకర్ పూజలు చేశారు. ఈ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

2 వేల మందితో స్పీకర్ రోడ్‌షో

చిట్యాల నుంచి వెంకట్రావుపల్లి(సి)లోని మార్కెట్ గోదామ్‌ల వరకు స్పీకర్ మధుసూదనాచారి పాదయాత్ర, రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు, కార్యకర్తలు బంతిపూల దండలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో, కోలాటం కళాకారులతో 2 వేల మందితో పాదయాత్ర సాగింది. ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని సందర్శించి వైద్య సేవల గురించి ఆరా తీశారు. 50 పడకల ఆస్పత్రిని త్వరలోనే ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తిర్మలాపూర్ గ్రామంలో అమర్చిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి రాత్రి 8 గంటలకు చల్లగరిగె గ్రామానికి చేరుకున్నారు. పల్లె ప్రగతిపై ప్రజలతో చర్చించారు. యాదవ కమ్యూనిటీ హాల్‌లో స్పీకర్ ప్రగతి నిద్రకు ఉపక్రమించారు. కార్యక్రమంలో డీసీహెచ్ గోపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నవనీతరావు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంభం రవీందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కర్రె అశోక్‌రెడ్డి, నాపాక ఆలయ కమిటీ చైర్మన్ ఏరుకొండ గణపతి, మండల ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లయ్య, సర్పంచ్ పుల్లూరి రమాదేవి, యూత్ మండల అధ్యక్షుడు జన్నె యుగంధర్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, నోముల మమత, పిట్టల సుధాకర్, పుల్లూరి సతీష్, రాయమల్లు, రవీందర్, కిరణ్, కిష్టయ్య, శంకర్, రమణాచారి, రమేష్, నాగరాజు, రాజు, రమేష్, బాలరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలను నివారించాలి

- టీజేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ అంబటి శ్రీనివాస్

నల్లబెల్లి(నర్సంపేట): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ రైతు ఆత్మహత్యలను నివారించాలని టీజేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని కన్నారావుపేటలో అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న పల్నాటి నారాయణ(35) మృతదేహాన్ని బుధవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధిక వర్షాలతో పత్తికి తెగుళ్లు సోకి దిగుబడి తగ్గడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు జావిద్, బొట్ల పవన్, రాజేశ్వర్‌రావు, ఐలయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ చేయాలి


ఖజానా అధికారితో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

భూపాలపల్లి అర్బన్: నూతన జిల్లాలు ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగుల ద్వారా జెడ్పీ జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ నుంచి మినహాయి ంచిన సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దేవులపల్లి సత్యనారాయణ, రేగూరి సుభాకర్‌రెడ్డి జిల్లా ఖజానాశాఖ అధికారి శ్రీనివాస్‌ను బుధవారం కోరారు. నూతన జిల్లాలు ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగుల నుంచి మినహాయించిన సొమ్ము వారి ఖాతాల్లో జమకాకపోవడంతో రుణ సదుపాయం పొందే అవకాశం కోల్పోతున్నట్లు వెల్లడించారు. అలాగే సొమ్ము జమపై వచ్చే వడ్డీని నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ధర్మయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అన్న మహేందర్, భూపాలపల్లి మండల శాఖ అధ్యక్షుడు విజయభాస్కర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టరొచ్చిందోచ్..

- తొలిసారిగా పెనుగోలుకు ట్రాక్టర్, మోటార్ సైకిళ్ల రాక
- దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రోడ్డు
- దారిని ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు
- వాహనాలు చేరుకోవడంతో ఆనందం


ట్రాక్టర్‌ను తీసుకెళ్తున్న దృశ్యం


ట్రాక్టర్ వద్ద గ్రామస్తుల హర్షం

వాజేడు: అది గుట్టలపైన ఉన్న ఒక కుగ్రామం. అక్కడ ఉండేవన్నీ గిరిజన కుటుంబాలే! ఆ ఊరికి వెళ్లాలంటే కాలినడక తప్ప మరోదారి లేదు. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్న గూడెంవాసులు చేయిచేయి కలిపి రహదారిని కొంత బాగుచేసుకున్నారు. దారికి అడ్డంగా ఉన్న రాళ్లను తీసివేసి గుంతలు ఉన్న చోట మట్టి పోసి చదును చేశారు. ఆపై అక్కడికి వాహనాలను తీసుకెళ్లి సంతోషం ప్రకటించారు. వాజేడు మండలంలోని కొంగాల గ్రామ పంచాయతీలో ఉన్న పెనుగోలు పల్లెలో బుధవారం జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామానికి వెళ్లాలంటే 15 కిలోమీటర్లు కాలినడకన మూడు వాగులు దాటి వెళ్లాలి. బాట మొత్తం రాళ్లురప్పలు, గుంతలమయమై ఉంది. ఏ వస్తువు కొనాలన్నా గుట్టలు దిగి కిందకు వచ్చి తెచ్చుకోవాల్సిందే. రహదారిని బాగుచేస్తే తమ కష్టాలు కొంతైనా తీరుతాయని పెనుగోలు గిరిజనులు ఆశించారు. రహదారిని బాగుచేయమని అధికార్లకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. దీంతో గ్రామ గిరిజనులే చేయిచేయి కలిపి రహదారిని కొంతమేర బాగుచేసుకున్నారు. రమేష్ అనే యువకుడు స్నేహితుల సాయంతో కింది నుంచి ట్రాక్టర్, రెండు మోటార్ సైకిళ్లను పెనుగోలు గ్రామానికి తీసుకొచ్చాడు. ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలు పెనుగోలుకు చేరుకోగానే గ్రామస్తుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు రోడ్డు వేయాలని కోరారు.

గిరిజనుల కష్టాలని పట్టించుకోవడం లేదు

పెనుగోలు గిరిజనులు గుట్టలపై అష్టకష్టాలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. వారికి రహదారి సమస్య తీవ్రంగా ఉంది. దాని బాగుచేయాలనే ధ్యాస అధికారుల్లో కొరవడింది. అక్కడ గ్రామం ఉన్న విషయాన్నే అధికారులు విస్మరించారు. అధికారులు వెంటనే దారిని బాగు చేసి శాశ్వత రహదారిని నిర్మించాలి. **– తల్లడి ఆదినారాయణ**

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

పెనుగోలు గిరిజనులకు రహదారి సౌకర్యం లేని మాట వాస్తవమే. వారి సమస్య అనాదిగా వస్తుంది. రహదారి విషయమై పలుమార్లు జిల్లా అధికారులకు నివేదించాం. మరోసారి కూడా వారి దృష్టికి తీసుకెళ్తాం. **– ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్**

దివంగత ఏఎస్సై కుటుంబానికి చేయూత


చెక్కును అందిస్తున్న అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్

భూపాలపల్లి: మంగపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సారయ్య కుటుంబానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్ రూ.6 లక్షల 36 వేల చెక్కును సారయ్య సతీమణి సమ్మక్కకు అందించారు. దివంగత ఏఎస్సై సారయ్య కుటుంబాన్ని జిల్లా పోలీస్‌శాఖ అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ యుగంధర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం నేత శోభన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో పల్లి రైతుల ఆందోళన


మార్కెట్‌లో ఆందోళన చేస్తున్న రైతులు

కేసముద్రం: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కూడా ఇవ్వడం లేదని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పల్లి రైతులు ఆందోళనకు దిగారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం రాత్రి మార్కెట్‌కు చేరుకున్నారు. మార్కెట్‌కు వచ్చిన 126 కూట్లకు లాట్ నంబర్లు ఇచ్చిన అనంతరం, వ్యాపారులు టెండర్లు వేశారు. తీరా విన్నర్ లీస్టు విడుదల అయ్యాక.. అందులో క్వింటాకు రూ.2,000 నుంచి రూ.4 వేల లోపుగా ధర పడడంతో రైతులు ఆగ్రహానికి లోనయ్యారు. ఇదేంటి 'పల్లికి గింత తక్కువ ధర పెడుతారా..' అంటూ మార్కెట్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన దిగారు. ఈ నామ్ విధానంతో తమకు ధర కలిసి వస్తుందనుకుంటే రోజురోజుకూ వ్యాపారులు కుమ్మక్కై ధర తగ్గిస్తున్నారంటూ మండిపడ్డారు. మార్కెట్ అధికారులు వ్యాపారులను పిలిచి మాట్లాడుతామని చెప్పడంతో రైతులు శాంతించారు. ఆ తర్వాత 3 గంటల సమయంలో వచ్చి రేటు పెంచుతారా లేదా అంటూ ప్రశ్నించారు. అప్పటికే వ్యాపారులతో చర్చలు జరిపిన అధికారులు పల్లికాయ పచ్చిగా ఉందంటూ పాత ధరకే కాంటాలు పెట్టించే ప్రయత్నం చేశారు. దీంతో రైతులు మరోసారి వాగ్వాదానికి దిగారు. తీరా సాయంత్రం అయ్యాక కూడా అధికారులు, వ్యాపారులు రేటు విషయంలో మార్పు చేయకపోవడంతో రైతులు రాత్రి వరకు పడిగాపులు కారి పడిన ధరకే అమ్ముకుని వెళ్లిపోయారు.

ఇల్లెందు ఏరియా ఆస్పత్రిని ఎత్తివేసేందుకు సింగరేణి యాజమాన్యం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైద్యులతో కాల్ డ్యూటీలు చేయిస్తోంది. త్వరలో 21 ఇన్‌క్లైన్ భూగర్భ గని మూసివేత నేపథ్యంలో ఏరియా ఆస్పత్రికి ఎసరు పెట్టారని కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

- ☆ సింగరేణి దవాఖానాలో వైద్యులకు షిఫ్టులు రద్దు
- ☆ కాల్ డ్యూటీలతో రోగులకు చికిత్స
- ☆ ఆందోళనకు సన్నద్ధమవుతున్న కార్మిక సంఘాలు

ఇల్లెందు ఆస్పత్రి ఎత్తివేత?



ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాల

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం):

సింగరేణి ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే వైద్యశాలలోని వైద్యులకు షిఫ్టుల రద్దు చేసి, కాల్ డ్యూటీ(షిఫ్టులవారీగా కాకుండా పిలిస్తే ఆస్పత్రికి వచ్చే సేవలందించడం)లను అమలు చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇన్‌పేషంట్ల సంఖ్య తగ్గిపోయిందనే కారణంతో ఇటీవల వంటగదిని మూసివేశారు. ఇల్లెందు ఏరి యా జేకేకాలనీ షుగర్ రోగులు ఏరియా వైద్యశాలకు రాకుండా జేకేకాలనీలో గల డిస్పెన్సరీలోనే ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపట్టారు. వైద్యశాలలో నలుగురు వైద్యులు, ఒక డీవైసీఎం పనిచేస్తున్నారు. అకస్మాతుగా యాజమాన్యం వైద్యశాలలో పలు మార్పులు చేయడంతో కార్మికులు పలు సందేహాలు నెలకొంటున్నాయి. 21 ఇన్‌క్లైన్ జీవిత కాలం ముగుస్తున్నందునే ముందస్తుగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం శ్రీకారం చుట్టిందని కార్మికులు పేర్కొంటున్నారు. వైద్యశాల ఎత్తివేతపై పలు కార్మిక సంఘాల నేతలు దశలవారీ ఆందోళనలు చేపట్టేదుకు సన్నద్ధమవుతున్నారు.

వైద్యం అందని ద్రాక్షేనా..?

ఇల్లెందు ఏరియాలో సుమారు 1000 మంది కార్మికులు పని చేస్తున్నారు. దాదాపు 2వేలకు పైగా మాజీ గని కార్మిక కుటుంబాలు జీవిస్తున్నాయి. వైద్యశాలలో గుండె, చర్మ, చెవి, కంటి, ముక్కు, మూత్రపిండాలు తదితర వైద్య నిపుణులు లేకపోవడంతో కొంత మంది కార్మికులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. గత ఐదు నెలల నుంచి వైద్యశాలలో ఇన్‌పేషెంట్ల సంఖ్య సుమారు 60 నుంచి 90 మంది మాత్రమే ఉంటున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. గైనకాలజిస్టు లేకపోవడంతో గర్భిణులను కొత్తగూడెం ఏరియా వైద్యశాలకు రెఫర్ చేస్తున్నారు. ఈ క్రమంలో వైద్యశాలను ఎత్తివేస్తే కార్మికులకు, మాజీ గని కార్మికులు వారి కుటుంబాలకుకంపెనీ వైద్యం అందని ద్రాక్షగా మారనుంది.

ఆందోళనలు నిర్వహిస్తాం



21 ఇన్‌క్లైన్ మూసివేతలో భాగంగానే యాజమాన్యం మొదటగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వైద్యశాలను పరిరక్షించుకునేందుకు దశవారీగా ఆందోళనలు నిర్వహిస్తాం. 21 ఇన్‌క్లైన్‌ను కాపాడుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన గుర్తింపు సంఘం నేతలు.. ఏరియా వైద్యశాలను ఎత్తివేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు?

– సారయ్య, ఏఐటీయూసీ నేత

ఎత్తివేతను అడ్డుకుంటాం



ఏరియా వైద్యశాలను ఎత్తివేతను యూనియన్ ద్వారా అడ్డుకుంటాం. గని గత ఏడాదిలోనే 21 ఇన్‌క్లైన్‌ను యాజమాన్యం మూసివేసేందుకు యత్నించగా మా యూనియన్ ద్వారానే అడ్డుకున్నాము. యాజమాన్యం గనిని మూసివేస్తే సహించేదిలేదు.

–లింగాల జగన్నాథం, టీబీజీకేఎస్ నేత

ఐక్యంగా పోరాడాలి



యాజమాన్యం ఏరియా వైదశాలను ఎత్తివేసేందుకు పూనుకుంది. వైద్యశాల అనంతరం క్రమకమంగా ఇతర శాఖలు కూడా మూసివేసేందుకు చర్యలు తీసుకుంటోంది. కార్మిక సంఘాలన్ని ఐక్యంగా పోరాడి వైద్యశాల ఎత్తివేతను అడ్డుకోవాలి.

–మీరా, సింగరేణి డ్రైవర్స్, ఈపీ ఆపరేటర్స్ సంఘం నేత

వైద్యశాల ఎత్తివేత అవాస్తవం



ఏరియా వైద్యశాలను ఎత్తివేయడం అవాస్తవం. ఇప్పటి వరకు యాజమాన్యానికి అలాంటి ఆలోచనే లేదు. వైద్యశాలకు వచ్చే ఇన్‌పేషెంట్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోవడం వల్లనే యాజమాన్యం డాక్టర్లకు కాల్ డ్యూటీ, వంటగది మూసివేత తదితర చర్యలు చేపట్టింది. కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– కందుకూరి లక్ష్మీనారాయణ, ఏరియా జీఎం

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు, తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన యూనియన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. హామీల అమలుకు పోరాటం చేయనున్నట్లు తెలిపారు. 10వ వేజ్ బోర్డ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని ఈ నెల 17న జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు సీఎంపీఎఫ్, పెన్షన్ ఆర్డర్ కాపీ, ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటయూసీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దమ్మాలాపాటి శేషయ్య, నాయకులు నామ వెంకటేశ్వరరావు, బరిగెల సాయిలు, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, వంగా వెంకట్, రాంగోపాల్, డి రాజారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గట్టయ్య

సేవా కోసం ప్రత్యేక వెబ్‌సైట్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సేవా సభ్యుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు పి క్రిష్ణవేణి కొండయ్య తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో బుధవారం సేవా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సేవా అధ్యక్షురాలు క్రిష్ణవేణి కొండయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి ఏటా సేవా ఆధ్వర్యంలో పలు రకాల సేవ, సామాజిక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు, సమీప గ్రామాల యువత, మహిళల కోసం ప్రత్యేక వృత్తి శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు. వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు వెబ్‌సైట్ ప్రారంభించామన్నారు. బెల్లంపల్లిలో జరిగిన క్రీడల్లో భూపాలపల్లికి చెందిన సేవా సభ్యురాలు ప్రమీల బహుమతి సాధించటం పట్ల అభినందించారు. సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ మధార్‌సాహెబ్, ఎండీ మతీన్, సేవా కార్యదర్శి పుష్పలత, సహాయ కార్యదర్శి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దు చేయాలి


జీఎం ఆనందరావుకు వినతి పత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం):

సింగరేణి యాజమాన్యం బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, ఆ ఉద్యోగాలను ఆదివాసీలకే ఇవ్వాలని కోరుతూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం తెలంగాణ ఆదివాసీ స్టూడెంట్స్ నిరుద్యోగ ఐక్యకార్యచరణ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జీఎం (పర్సనల్) ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లెందు, మణుగూరు, ఆదిలాబాద్‌లలోని సుమారు 532 ఆదివాసీ భూ నిర్వాసిత కుటుంబాలకు జీఓ ఎంఎస్ నంబర్ 34 ద్వారా బదిలీవర్కర్ల ఉద్యోగాలు ఇస్తామని సింగరేణి అధికారులు హామీ ఇచ్చారని అన్నారు. 2014 నవంబర్‌లో జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సమావేశంలో కూడా ఇందుకు ఒప్పుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి, ఆదివాసీలకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు బట్ట రామకృష్ణ, కోడెం రామనాథం, కొమరం శంకర్, జోగ సంపత్, ముక్తి రామకృష్ణ, పద్దం శ్రీనివాస్, కొర్స శరత్‌బాబు, బంగారు రవి, పూసం సుధీర్, తుమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఒరిగిన విద్యుత్ స్తంభం



మల్హర్: మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని తాడ్వాయి శివారు పరిధిలో రోడ్డు ప్రక్కన వేసిన విద్యుత్ స్తంభం వంగి ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి బాగుచే యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

లోకల్ వాయిస్

డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి



మల్హర్: మండల కేంద్రంలో డ్రైనేజీలు సక్ర మంగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. వర్షాకాలంలో చిన్నపాటి చిరుజల్లులకు మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. డ్రైనేజీలు ఏర్పాటు చేసి మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–రామిడి సురేష్, తాడిచర్ల, మల్హర్

ఇన్‌చార్జి పాలనతో ఇక్కట్లు

- ప్రభుత్వ కార్యాలయాల్లో భర్తీ కాని ఖాళీ పోస్టులు
- సిబ్బందిపై పెరుగుతున్న పని భారం
- అస్తవ్యస్తంగా పాలన
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఎంపీడీఓ కార్యాలయం



తహసీల్దార్ కార్యాలయం

మల్హర్: మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీ చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఆయా కార్యాలయాల్లో కొన్నేళ్లుగా పలు పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఇటు ప్రజాప్రతినిధులు, అటు జిల్లా స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో పాలన సక్రమంగా సాగక మండల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఉన్న సిబ్బందిపై పనిభారం పెరగడంతో ..పనులు సకాలంలో పూర్తి కావడం లేదు. దీంతో మండల ప్రజలు పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది.

ఖాళీ పోస్టుల భర్తీ ఎప్పుడో..?

తహసీల్దార్ కార్యాలయంలో కొన్నేళ్ల నుంచి ఖాళీ పోస్టుల సమస్య వెంటాడుతోంది. ముఖ్యంగా సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఇటీవలి కాలంలో తాడిచర్ల వీఆర్‌ఓగా విధులు నిర్వహించిన అంజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎడ్లపల్లి, రుద్రారం వీఆర్‌ఓ విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం తాడిచర్ల గ్రామానికి కాపురం వీఆర్‌ఓను, ఎడ్లపల్లి గ్రామానికి వల్లేకుంట వీఆర్‌ఓను, రుద్రారం గ్రామానికి నాచారం వీఆర్‌ఓను ఇన్‌చార్జిలుగా నియమించారు. భూ ప్రక్షాళన కార్యక్రమంతో.. ఉన్న అరకొర సిబ్బంది పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో...

ఎంపీడీఓ కార్యాలయంలో రెగ్యులర్ ఎంపీడీఓ లేక మంథని ఎంపీడీఓ వెంకటచైతన్య డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి లేకపోవడంతో కాటారం అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈఓఆర్డీగా రుద్రారం కార్యదర్శికి ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. అలాగే పది గ్రామ పంచాయతీలో పరిధిలో ఇద్దరు రెగ్యులర్‌గా విధులు నిర్వహిస్తుండగా ఇద్దరు డిప్యూటేషన్‌పై వచ్చి కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన ఆరు గ్రామ పంచాయతీలకు నలుగురికి ఇన్‌చార్జి బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



మండలంలో ఖాళీగా ఉన్న పోస్టుల ఖాళీల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. ప్రధాన శాఖలు ఖాళీగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– సురేష్, తహసీల్దార్, మల్హర్

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

పీఆర్‌టీయూ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

మహదేవపూర్: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పీఆర్‌టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి డిమాండ్ చేశారు. మహదేవపూర్ మండల వనరుల కేంద్రం వద్ద బుధవారం ఎంపీపీ వసంత, జెడ్పీటీసీ హసీనాభాను, సర్పంచ్ రాజబాపు, పీఆర్‌టీయూ సంఘ నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం శ్రీదేవి మాట్లాడారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ.. పాఠశాలలో వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్య పెంపు, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, సుదీర్ఘకాలంగా పని చేస్తున్న వారిని బదిలీ చేయాలని అన్నారు. మహదేవపూర్, పలిమెల మండలాల్లో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంచార్జ్ ఎంఈఓ శ్రీనివాస్, అడువ రాజయ్య, రమేష్, ఉమామహేష్, సర్దార్, విశ్వపాదం, అపర్ణ, విరాట్, రాజు నాయక్, లక్ష్మీదేవి, శారద, భాగ్యలక్ష్మీ, భాస్కర్, అన్నారెడ్డి, ఆనందం, రవీందర్, తిరుపతి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

14 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో 14మంది పేకాట రాయుళ్లను ఎస్సై శ్రీనివాస్ అరెస్టు చేశారు. బుధవారం ఆయన కాళేశ్వరం గ్రామానికి చెందిన పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

తాత్కాలిక రోడ్డు నిర్మించాలి



కనుకునూర్‌లోని చెలిమెల వాగు

మహాముత్తారం: మండలంలోని కనుకునూర్‌లోని చెలిమెల వాగుపై రోడ్డులేక వాహనాలు, ఎడ్లబండ్లు వాగులో నుంచి వెళ్లడానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వాగుపై తాత్కాలిక రోడ్డు వేసి గ్రామస్తులకు, వాహనదారులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'సంపూర్ణ స్వస్థత'పై అవగాహన

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బుధవారం సంపూర్ణ స్వస్థత కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి నుంచి మండలంలో కార్యక్రమంప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బీపీ, షుగర్, క్యాన్సర్, క్యాన్సర్లు తదితర వ్యాధులకు సంబంధించి ప్రజలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులను గుర్తించి ప్రతి నెల మందులు పంపిణీ చేయడం జరుగుతుందని క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు ఉన్నత వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రులకు రెఫర్ చేయనున్నట్లు తెలిపారు. సబ్‌సెంటర్ స్థాయిలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పంతకాని సమ్మయ్య, హెచ్ఈఓ విజేందర్‌రెడ్డి, నాయకులు మంత్రి నరేష్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

మహదేవపూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిల పక్షాన్ని న్యూఢిల్లీకి పంపాలని డిమాండ్ చేస్తూ మహదేవపూర్‌లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి.

కలెక్టర్ బదిలీని నిలిపివేయాలి

అంబేద్కర్ సంఘం కార్యదర్శి వెంకటయ్య

మహాముత్తారం: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పథకాలు అమలు చేయడంలో ముఖ్యభూమిక పోషిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి బదిలీని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని అంబేద్కర్ సంఘం మంథని డివిజన్ కార్యదర్శి బొబ్బిలి వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడారు. కలెక్టర్ రాత్రి పగలు తేడాలేకుండా అటవీ గ్రామాల్లో పర్యటించి ప్రజలను పలు సమస్యలు అడిగి అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజల మన్ననలు పొందిన జిల్లా కలెక్టర్ మురళిని అనతికాలంలో బదిలీ చేయడం వల్ల జిల్లా, మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడే అవకాశం ఉన్నందున కలెక్టర్ బదిలీని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

న్యూస్ బాక్స్

గంగపుత్రులకు న్యాయం చేయాలి

మహదేవపూర్: మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మత్స్యకారుల సంక్షేమంలో ప్రథమ ప్రాధాన్యత గంగపుత్రులకే ఇస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇచ్చిన మాటను అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంపైనే ఉందని గంగపుత్ర సంఘం నాయకులు బుధవారం స్థానిక ఐబీ విశ్రాంతి భవనంలో అన్నారు. సంఘం బాధ్యుడు నాగుల ధర్మయ్య మాట్లాడారు. చేపలు పట్టడం రాని వారికి మత్స్యకార్మిక సొసైటీలో సభ్యత్వం కల్పించడం దారుణమన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు గంగపుత్రులతో పాటు మత్స్యకార్మిక సొసైటీలో సభ్యత్వం ఉన్నవారిని గోదావరినదిలో చేపలు పట్టేందుకు పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేపలు పట్టినవారికి సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గరిగె రమేష్, గంధం కృష్ణ, రాసకట్ల సంతోష్, ముద్రగడ సురేష్, గరిగె ప్రసాద్, మచ్చ ఉపేందర్, దొంగరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగుపల్లిలో పూలే జయంతి వేడుకలు



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న నాయకులు

మహాముత్తారం: సావిత్రిబాయ్‌పూలే జయంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, టీమాస్ ఆధ్వర్యంలో మండలంలోని ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్ఎఫ్ఐ మండలశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, టీమాస్ నాయకులు పి.రాజేందర్, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, గున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంతో.. తీరనున్న భక్తుల కష్టాలు



కాళేశ్వరం: పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయం పరిధిలోని త్రివేణి సంగమ గోదావరిలో భక్తుల సౌకర్యార్థం అన్నారం బ్యారేజీ నిర్మిస్తున్న అఫ్కాన్ ఇన్‌ఫ్రా సంస్థ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ నుంచి గోదావరిలో నీళ్ల వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. బుధవారం ఉదయం అన్నారం బ్యారేజీ ప్రాజెక్టు మేనేజర్ శేఖర్‌దాస్, హెచ్ఆర్ మేనేజర్ గోవర్ధన్ భార్గవ పనులు ప్రారంభించారు. గత నెలలో అఫ్కాన్ ఎండీ కాళేశ్వరాలయంలో పూజలు చేసిన సందర్భంలో.. రోడ్డులేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆలయ అధికారులు వివరించారు.స్పందించిన ఎండీ రోడ్డు వేయాలని తమ సిబ్బందిని ఆదేశించారు. దీంతో గోదావరి పుష్కర ఘాటు నుంచి నీళ్ల వరకు 15 ఫీట్ల వెడల్పుతో సీసీ రోడ్డును వేయిస్తున్నారు. కాగా రోడుడ నిర్మాణంతో భక్తుల కష్టాలు తీరాయని పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాటారం: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం వర్గీకరణ బిల్లు కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ స్పందించి అఖిల పక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకెళ్లి శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు ఆశయ్య, జిల్లా కార్యదర్శి బొడ్డు రాజబాబు, మాజీ అధ్యక్షుడు అక్కపాక మల్లయ్య, ఆత్కూరి బాలరాజు, ముత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షలు

పలిమెల: తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణకు తోడ్పడాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఉపవాస దీక్షలు ప్రారంభించినట్లు మండల అధ్యక్షుడు చెన్నూరి వెంకటస్వామి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరి శ్రీకాంత్, లక్ష్మన్, నరసింహారావు, ప్రశాంత్, సాగర్, సదానందం, శ్రీనివాస్, సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతను జాగృతం చేస్తాం

డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

మహదేవపూర్: ఉక్కు నరాలు.. ఇనుప కండరాలు.. వజ్ర సంకల్పం ఉన్న యువత నా వెంట ఉంటే ప్రపంచంలో మన దేశాన్ని అగ్రస్థానంలో ఉంచుతానన్న స్వామి వివేకానందుడి మార్గంలో 2018లో పయనించి యువతను జాగృతం చేస్తామని కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మహదేవపూర్ పోలీసు స్టేషన్‌లో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, కుల, ప్రజా సంఘాల నాయకులు, విద్యాసంస్థల సహకారంతో 2018లో మరిన్ని కార్యక్రమాలను చేడుతామన్నారు. దేశానికి శక్తినిచ్చే యువతను మేలుకొల్పి వారికి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు అవగాహన సదస్సులతో పాటు ఉద్యోగ, ఉపాధి మార్గాల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని యువతకు సరైన సూచనలు ఇచ్చే వాళ్లు లేకపోవడంతో ఆటపాటలకు ఆకర్షితులై సంఘ విద్రోహశక్తులకు సహకరించారని వారికి సరైన అవగాహన కల్పిస్తే దేశానికి, సమాజానికి ఉపయోగపడుతారని అన్నారు. మహదేవపూర్, కాటారం, పలిమెల, కాళేశ్వరం, మహాముత్తారం, మల్హర్ పోలీసు స్టేషన్ల పరిధిలోని అటవీ గ్రామాల్లో ప్రజలతో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి గుడుంబా, గుట్కా, ఇప్పపువ్వుసారా, గంజాయి తదితర మత్తుపదార్థాల వల్ల సంభవించే రోగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్యారోగ్య సబ్–సెంటర్ల ద్వారా మరిన్ని సేవలు అందేలా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తీసుకువచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తామన్నారు. బెల్టుషాపులను, కలప అక్రమ రవాణాను అరికడుతామన్నారు. పోలీసు ఠాణాల్లో రిసెప్షన్ కౌంటర్‌లలో ఫిర్యాదుదారులకు మర్యాదలు జరిగేలా చూస్తామన్నారు. సంఘ విద్రోహశక్తులతో చేతులు కలిపినా, చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో మహదేవపూర్ సీఐ రమేష్, ఎస్ఐలు ఉదయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



వై భాస్కర్‌రావు,
ఎంపీడీఓ
మహాముత్తారం
అంశం: పారిశుద్ధ్యంపై

మహాముత్తారం:

ప్రశ్న: అన్ని గ్రామపంచాయతీలకు కార్యదర్శులు ఉన్నారా?

జవాబు: మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఉంది. 12 గ్రామపంచాయతీలకు ముగ్గురు కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. కార్యదర్శుల కొరతపై జిల్లా ఉన్నతాధికారులకు వివరించాం.

ప్రశ్న: పారిశుద్ధ్య నిర్వహణకోసం తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: పంచాయతీ కార్యదర్శులకు, కారోబార్లకు అవగాహన కల్పించాం. అన్ని గ్రామపంచాయతీలకు బ్లీచింగ్‌పౌడర్‌ను సరఫరా చేశాం. ఆయా గ్రామపంచాయతీల్లోని మురిగు కాల్వలను శుభ్రం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కారోబార్లకు సూచించాం. వారు సఫాయిల ద్వారా మురిగునీరును తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లే పనిలో నిమగ్నమైనారు. అదేవిధంగా బోరింగుల వద్ద నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

మరుగుదొడ్డి ఖచ్చితంగా నిర్మించుకోవాలి

ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మల్లికార్జున్‌రెడ్డి



కాటారం: మాట్లాడుతున్న మల్లికార్జున్ రెడ్డి

కాటారం: ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఖచ్చితంగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మల్లికార్జున్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి మండలంలోని కొత్తపల్లిలో ఓడీఎఫ్‌పై కళాజాత బృందం ప్రదర్శనలు నిర్వహించింది. పాటలు, నాటికల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో మరుగుదొడ్డి లేకపోవడం వల్ల కలిగే అనార్థాలపై క్షుణ్ణంగా వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్మాణ వ్యయాన్ని అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్డి లేని ఇంటికి కరెంట్, తాగునీరు, ఇతరత్రా పథకాలు నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సతీశ్, సర్పంచ్ ఉప్పుల రాజయ్య, పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాజాత

మహాముత్తారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణంపై బుధవారం మండలంలోని కొత్తముత్తారం, పోలంపల్లె గ్రామంలో గడ్డం రమేష్ కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గడ్డం పున్నంచెందర్, దాసరి వెంకటస్వామి, కొండెంగల రాజమల్లు, తూర్పుటి శ్రీకృష్ణ, ఆసంపల్లి మహేష్, శైలజ, గుండ్ల భగత్, వావిళ్ల ఇంద్రజ, దాసరి రమాదేవి, జరుపుల ప్రేమ్‌నాయక్ పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం మండల అధ్యక్షుడిగా గురిసింగ బాపు

మహదేవపూర్: మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం సమావేశం బుధవారం మహదేవపూర్ ఐబీ విశ్రాంతి భవనంలో ఫోరం జిల్లా నాయకుడు అంది భాస్కర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మహదేవపూర్ సర్పంచ్ రాజబాపుతో పాటు మాజీ ఎంపీపీ గుర్సింగ్ బాపు, మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు దేవేందర్, రాజలింగయ్య, గంగయ్య, శంకరయ్య, అంగజాల రమేష్, సారయ్య, గట్టయ్య, మాజీ సర్పంచ్‌లు మచ్చ రాజయ్య, ఒడ్డె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండల మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం కన్వీనర్‌గా మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, కో–కన్వీనర్లుగా కలికోట దేవేందర్, మచ్చ రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలిమెల ఫోరం కన్వీనర్‌గా రాజలింగయ్యగౌడ్, కో–కన్వీనర్లుగా కుమ్మరి మల్లయ్య, మట్టి పాపారావులను ఎన్నుకున్నారు. ఫోరం జిల్లా నాయకుడు అంది భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలని, అర్హులైన వారికి రెండుపడకల ఇండ్లు, మూడు ఎకరాల భూమి, రూ.10 లక్షల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మాజీ ప్రజా ప్రతినిధులు ఉద్యమం చేస్తామని అన్నారు.

హలో సాక్షి..
ములుగు : 9705074445
వెంకటాపూర్(ఎం): 9705346437
మంగపేట : 9676267545
తాడ్వాయి : 9441332695
ఏటూరునాగారం : 9440227252
గోవిందరావుపేట : 9705346436
కన్నాయిగూడెం : 9908123126
వాజేడు : 9603344011
వెంకటాపురం(కె) : 9160781410



నడిరోడ్డుపై నల్లా గేట్‌వాల్వ్



ములుగురూరల్: ములుగు మండలకేంద్రంలోని రామాలయం పక్క వీధిలో రోడ్డుపై ఉన్న నల్లా గేట్‌వాల్వ్ ప్రమాదకరంగా మారింది. రాత్రిపూట ద్విచక్రవాహనదారులు దీనిని గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. నీళ్ల సరఫరా చేసిన ప్రతిసారి గేట్ వాల్వ్ నీరు వృథాగా పోయి చుట్టుపక్కల బురదగా మారుతోంది. పంచాయతీ అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న గేట్‌వాల్వ్‌ను తొలగించాలి.

– చీకుర్తి మధుయాదవ్, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705074445

పర్యాటకంపై పట్టింపేది?

- గుంతల రోడ్డుతో లక్నవరం పర్యాటకుల బేజార్
- 2016లో ప్రారంభమైన రోడ్డు పనులు నేటికీ పూర్తి కాని వైనం
- అటవీఅధికారుల అభ్యంతరంతో నిలిచిన పనులు
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు



గుంతలమయంగా ఉన్న కల్వర్టు అప్రోచ్ రోడ్డు

గోవిందరావుపేట: పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న లక్నవరం సరస్సుకు వెళ్లే రోడ్డు గుంతలయమంగా మారింది. ఈ దారిలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. 2016లో బుస్సాపూర్ గ్రామం నుంచి లక్నవరం సరస్సు వరకు వెళ్లే సుమారు 4 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 2 కోట్ల నిధులు మంజూరైనా ఆ పనులు నేటికి పూర్తి కాలేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పర్యాటకులు గుంతల రోడ్డులోనే ప్రయాణించాల్సి వస్తోంది. 2016 నవంబర్‌లో మంత్రి చందూలాల్ ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మూడు నెలల అనంతరం పనులు చేపట్టారు. బుస్సాపూర్‌లో ప్రారంభమైన రోడ్డు పనులు గ్రామం శివారుల్లోకి వెళ్లగానే అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ అభ్యంతరం తెలిపారు. అనుమతి తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. అటవీ అధికారులు పనులు నిలిపివేసిన అనంతరం ఆర్‌ఎండ్‌బీ అధికారులు అటవీశాఖకు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తును పస్రా రేంజ్ కార్యాలయ అధికారులు పరిశీలిస్తున్నారు. రోడ్డు పనులతో అటవీప్రాంతానికి జరిగే నష్టం వివరాలను ఫారెస్ట్ అధికారులు సేకరించి ఉన్నతాధికారులకు నివేదించారు. రోడ్డు పనులు చేపట్టాల్సిన అధికారుల మాత్రం ఆ దరఖాస్తు వివరాలను సేకరించడం లేదు. అనుమలు వచ్చాయా లేదా అని పరిశీలించడం లేదు. దీంతో పనులు చేపట్టేందుకు తవ్వి వదిలేసిన గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గతంలో నిర్మించిన కల్వర్టులకు అప్రోచింగ్ రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనాలు రోడ్డుకు తాకుతూ మరమ్మతుల బారిన పడుతున్నాయి. రోడ్డుకు రెండువైపులా తీసిన గుంతలతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు నిర్వహించాలని, పనులు ఆలస్యమయ్యే పరిస్థితి ఉంటే కనీసం రోడ్డుపై తీసిన గోతులను పూడ్చి వేయించాలని పర్యాటకులు కోరుతున్నారు.

న్యూస్‌బాక్స్

పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం



గిఫ్ట్ బాక్సులతో చిన్నారులు, సంస్థ ప్రతినిధులు

గోవిందరావుపేట: పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రాజెక్టునగర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. ప్రాజెక్టునగర్ బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ యాక్టివిటీ సంస్థ డివిజన్ కోఆర్డినేటర్ రోనీ ఒనాసిమస్ సందర్శించి విద్యార్థులకు నూతన సంవత్సర కానుకగా గిఫ్ట్ బాక్సులు అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గిఫ్ట్ బాక్సులు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు సహకారం అందించిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. టీం లీడర్ డాక్టర్ విల్సన్, అసోసియేట్ సురేష్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

సమాచారం

ములుగు: మండల కేంద్రంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్నాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలుంటాయి. ప్రసూతి, ఎమర్జెన్సీ 24గంటల సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఒకరు. ఓపీలో ముగ్గురు వైద్యులు ఉంటారు.

గ్యాస్ సమాచారం

హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు గురువారం ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లోని పలు గ్రామాలకు సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ సెల్ 9666602345కి సంప్రదించాలి. ఇతర సమస్యలకు కార్యాలయంలో సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సావిత్రిబాయి పూలే సేవలు మరవలేనివి





సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థి నేతలు, ఏటూరునాగారంలో టీచర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ములుగు: సావిత్రిబాయి పూలే సేవలు మరువలేవని పలువురు కొనియాడారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి జయంతిలో డీవైఎఫ్‌ఐ, జైభీమ్ యూత్ ఇండియా నాయకులు పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీవైఎఫ్‌ఐ నాయకుడు రత్నం ప్రవీణ్, జై భీమ్ యూత్ ఇండియా జిల్లా నాయకుడు ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థినులు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాగర్, రత్నం రాజేందర్, విద్యార్థినులు సంధ్యారాణి, వెన్నెల, విద్యార్థులు శ్రీకాంత్, నరేందర్, సుమన్, రమేష్ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

ఏటూరునాగారం: సావిత్రిబాయి పూలేను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని స్వేరోస్ జిల్లా నాయకుడు కొయ్యడ మల్లయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సావిత్రి బాయిపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు పర్వతాల రమాదేవిని స్వేరోస్ సంఘం నాయకులు సన్మానించారు. వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే కృషి చేశారని కొనియాడారు.

ములుగురూరల్: బాలికల విద్య కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలేను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమ్‌మహ్మద్ సూచించారు. మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

'విద్యారంగంపై ప్రభుత్వానికి చిన్నచూపు'

మంగపేట: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తొకల రవి బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించక పోవడంతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య నిర్వీర్యమైందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

అధికారులపై ఎంపీపీ భర్త జులుం

- దళిత సేవా సంఘం అధ్యక్షుడు రాంబాబు ఆరోపణ



మాట్లాడుతున్న రాంబాబు

ఏటూరునాగారం: ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న అధికారులపై ఎంపీపీ మెహరున్నీసా భర్త ఫత్తేమహ్మద్ జులుం ప్రదర్శిస్తున్నారని ఏజెన్సీ దళితుల సేవా సంఘం మండల అధ్యక్షుడు మామిడి రాంబాబు ఆరోపించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) దళిత ఉద్యోగిపై దురుసుగా మాట్లాడడాన్ని ఆయన ఖండించారు. అధికార పార్టీ అండతోనే దళిత ఉద్యోగులపై అసభ్యకరంగా మాట్లాడుతున్నడని ఆరోపించారు. ఎంపీపీ చాంబర్‌లో ఆమె భర్త ఉండడమే కాకుండా ఉద్యోగులపై అధికారం చెలాయించడం సరికాదన్నారు. దళిత ఉద్యోగులను దూషించిన ఎంపీపీ భర్తపై అట్రాసిటీ ఫిర్యాదు చేస్తామని అన్నారు. శ్రీరామ్, వావిలాల రాంనర్సయ్య, పడిదల సతీష్, సురేష్ పాల్గొన్నారు.



ఎంసీఏ
తిరుమల (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
హలో
మెహర్‌మహల్ (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ
శ్రీ వెంకటేశ్వర(ఏటూరునాగారం)

న్యూస్ బాక్స్

'ఉపాధి' నిధులెందుకు తగ్గాయి

వాజేడు: ఉపాధిహామీ పనులకు నిధులు ఎందుకు తక్కువగా వచ్చాయని నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య అధికారులను నిలదీశారు. బుధవారం వాజేడుకు వచ్చిన ఆయన ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఏపీఓ అంకూస్‌తో మాట్లాడి నిధుల వివరాలు సేకరించారు. వాజేడు మండలానికి కేవలం రూ. 85 లక్షలు మాత్రమే రావడంపై అసహనం వ్యక్తం చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాజాత

వెంకటాపురం(కె): మండలపరిధిలోని మరికాల గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంపై బుధవారం కళాజాత నిర్వహించారు. మండల అభివృద్ధి అకారి ఫణిచంద్ర కళాజాత ప్రారంభించి మాట్లాడారు. కళాకారులు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్లు పాలకుర్తి భిక్షం, సర్పంచ్ యాలం పద్మ, పంచాయతీ కార్యదర్శి గణపతి ఉన్నారు.

'కూలీలతో ఖాతాలను ఎందుకు తెరిపించడం లేదు'

వాజేడు: ఉపాధి హామీ కూలీలకు బ్యాంక్ ఖాతాలను ఎందుకు తెరిపించలేదని ఈజీఎస్ ఏపీడీలు వెంకటనారాయణ, చంద్రశేఖర్, నోడల్ ఆఫీసర్ కుమార స్వామి ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూలీల నగదు ఇంకా సస్పెన్స్ ఎకౌంట్‌లోనే ఉందని వారి ఖాతాలను తెరిపించకపోవడంతో పని చేసినా డబ్బులు చెల్లించలేక పోతున్నామన్నారు. కూలీలకు అకౌంట్‌లు తెరిపించాలని ఆదేశించారు. వారంరోజుల్లో కూలీల ఖాతాల్లో డబ్బులు జమయ్యేల చూడాలన్నారు. ఎఫ్ఏలు నిర్లక్ష్యం చేస్తే చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

రెడ్డి సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ అందించాలి

గోవిందరావుపేట: రెడ్డి కుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొమిరెల్లి భూమిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి యానాల వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా భూమిరెడ్డి హాజరై మాట్లాడారు.

పాలమ్ముతున్న పసిమొగ్గలు



ఏటూరునాగారం: చదువుకుంటూనే మండల కేంద్రంలో కొంతమంది చిన్నారులు పాల ప్యాకెట్లు విక్రయిస్తున్నారు. ఎముకలు కొరికేంత చలేస్తున్నా వారు భయపడకుండా ఉదయమే సైకిళ్లపై ప్యాకేట్లు విక్రయిస్తున్నారు. ప్యాకెట్లు అమ్మగా వచ్చిన డబ్బును తమ చదువు, ఇతర అవసరాలకు వినియోగించేందుకు చిన్నారులు ఈ పనిలో కుదిరారు.

గుడుంబా స్థావరాల ధ్వంసం

ములుగు: గుడుంబా స్థావరాలపై ములుగు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. గోవిందరావుపేట మండలం పాపయ్య, బాలాజీనగర్, దుప్పిళ్లగూడెం, మాన్యతండాల్లోని బుధవారం అధికారులు దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకొని, 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. సీఐ నర్సింహారెడ్డి, మాద వీలత, నీరజ, ఎస్సైలు కిషోర్‌బాబు, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, మాన్‌సింగ్ పాల్గొన్నారు.



బెల్లం పానకం డ్రమ్ములను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

పాఠశాలల్లో తనిఖీలు

ఏటూరునాగారం: ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో బుధవారం రాష్ట్రస్థాయి మానీటరింగ్ అధికారులు పర్యటించి పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం ప్రాథమిక పాఠశాల, ముప్పనపల్లి ఉన్నత పాఠశాల, ఏటూరునాగారంలోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర మానిటరింగ్ సభ్యులు శ్యాం సందరాచార్యులు, మంగపేట విద్యశాఖాధికారి లకావత్ రాజేష్, ఏటూరునాగారం విద్యాశాఖాధికారి అనంతుల సురేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఎఫ్-1, ఎఫ్ఏ-2, ఎఫ్-3 పరీక్ష పలితాలు, పాఠశాలల్లోని స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, 2, 3, 4, 5 తరగతుల విద్యార్థుల బ్యాగులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోడి వెంకట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సభ్యులు

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

ములుగురూరల్: మండలంలోని ఇంచర్ల ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ శ్రీనివాసులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. హాజరు పట్టికను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లితండ్రులకు నమ్మకం కలిగించేలా బోధన చేయాలని సూచించారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ములుగు: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. టీఆర్ఎస్ ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రేస్ మండల అధ్యక్షుడు వెములపల్లి భిక్షపతి, యాత్ మండల అధ్యక్షుడు సానికొమ్ము రవిందర్‌రెడ్డి, నాయకులు కాకి పురుషోత్తం, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

మాదిగను అణుగదొక్కుతున్న ప్రభుత్వం

టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను అణుగదొక్కుతుందని తెలంగాణ ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మూర లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీస్ వాక్షలకు సంఘీభావం తెలిపారు. ముంజాల భిక్షపతిగౌడ్, భాస్కర్‌గౌడ్, రమేష్, ఎమమ్మార్పీస్ నాయకులు రత్నం మొగిలి, జన్ను రవి, కనకం దేవదాసు, జన్ను జగ్జీవన్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వీరయ్య

దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సీతక్క

మండలకేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను బుధవారం మాజీ ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. సీతక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అఖిల పక్షనాయకులను ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారురు. నల్లెల కుమారస్వామి, పల్లె జయపాల్‌రెడ్డి, భద్రయ్య, బోడ రఘు, కొంరయ్య పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మడిపల్లి శ్యాంబాబు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల ఇన్‌చార్జి కల్లెపల్లి రమేష్ అధ్యక్షతన బుదవారం రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు.

బిల్ట్ క్యాజువల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంగపేట: ముందస్తు సమాచారం లేకుండా అర్ధంతరంగా ఉద్యోగాల నుంచి తొలగించిన బిల్ట్ క్యాజువల్ కార్మికులు 317 మందికి న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ అంటి నాగరాజుకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికులు మాట్లాడుతూ కమలాపురం ఫ్యాక్టరీలో 1994 నుంచి పనిచేస్తుంటే యాజమాన్యం 2000 సంవత్సరంలో తమను క్యాజువల్ వర్కర్స్‌గా గుర్తించిందన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా అన్ని అలవెన్స్‌లు కల్పించాల్సి ఉన్నా సంస్థ పట్టించుకోలేదని ఆరోపించారు. 317 మంది కార్మికులకు వేతన ఒప్పందం కొనసాగుతున్న క్రమంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 2014 ఏప్రిల్ 4న విధుల నుంచి బయటకు పంపించారని కార్మికులు వాపోయారు.

'ఆదివాసీలను ప్రభుత్వం అడ్డుకుంటోంది'

ఎస్ఎస్‌తాడ్వాయి: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తున్న ఆదివాసీలను ప్రభుత్వం కుట్రపురితంగా అడ్డుకుంటుందని ఏటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. మేడారంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్ప సునీల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రిజర్వేషన్లను అక్రమంగా దోచుకుంటున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి, వారి సర్టిఫికేట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాల ఆదివాసీ విద్యార్థులు, కుల సంఘాలు నిరసన చేపట్టి, తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసే బాలకృష్ణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోప్పుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లచ్చుపటేల్ ఉన్నారు.

'ములుగు జిల్లా ద్రోహి ఎంపీ సీతారాం నాయక్'

ములుగు: ములుగు సమ్మక్క-సారలమ్మ జిల్లా ఏర్పాటుకు సహకరించని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు అజ్మీర సీతారాంనాయక్ ములుగు జిల్లా ద్రోహి అని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ ఆరోపించారు. మండలకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మహిళా సంఘాల సభ్యులతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కోరడం సరైందన్నారు. వనదేవతల సాక్షిగా జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంజీవ, విజయ్‌చందర్, కుర్రి మల్లేష్, మహిళా సంఘం సభ్యులు అజ్మీర రజిని, సరిత, సరోజన, కమల, మానస, రజిత, స్వప్న పాల్గొన్నారు.

మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలి

ఏటూరునాగారం: మండలకేంద్రాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎండి. ఖైసర్ పాషా అన్నారు. బుధవారం ఐటీడీఏ ఆవరణలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్ డిపో, రోడ్డు విస్తారణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. మండలం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని, అధికారులు, మంత్రి పట్టించుకోవడం లేదని విమర్శించారు. బస్‌డిపో ఏర్పాటుకై చాలా సంవత్సరాల నుంచి పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మధు, రాజేష్, మనోజ్, సమ్మయ్య, నగేష్, రాజబాబు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సునీల్‌కుమార్, ఉద్యానవన అధికారి

అంశం: సబ్సిడీపై పనిముట్ల అందజేత



ఏటూరునాగారం:

ప్రశ్న: రైతులకు బిందు సెద్యం యూనిట్లు ఎన్ని ఇచ్చారు?

జవాబు: 2016-17 సంవత్సరంలో 594 మంది రైతులకు 1478 ఎకరాల్లో సాగు కోసం పనిముట్లు అందజేశాం. 2017-18లో 209 మంది రైతులకు 503 ఎకరాలల్లో యూనిట్లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశాం.

ప్రశ్న: స్పింకర్లు ఎన్ని యూనిట్లు ఇచ్చారు?

జవాబు: 2016-17 సంవత్సరంలో 298 మంది రైతులకు అందించాం. 298 ఎకరాల్లో సాగు కోసం బిగించడం జరుగుతుందన్నారు. 2017-18 సంవత్సరంలో 46 మంది రైతులనుంచి దరఖాస్తులు వచ్చాయి. 46 ఎకరాల్లో స్పింకర్లు ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేశాం.

ప్రశ్న: రాయితీపై పరికరాలు ఏమి ఇచ్చారు?

జవాబు: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటితోపాటు తైవాన్ స్ప్రేయర్లు కూడా ఉన్నాయి. సబ్సిడీ 50 శాతం రాయితీ ఇస్తున్నాం. దరఖాస్తు చేసుకునే వారు 1 బీ, ఆదార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను జతపర్చి ఇవ్వాలి.